## జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి



పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

16లో...


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 30, మే 2023 16 పేజీలు


# జిల్లాలో విఆర్ఎల వివరాల సేకరణ



**విద్యార్హతల ప్రకారం సర్దుబాటు**

**రెవిన్యూ శాఖలో కొనసాగించాలని డిమాండ్**

ప్రభాతవార్త - సూర్యాపేట : ఏళ్ల తరబడి విఆర్ఎలుగా పనిచేస్తున్నారు. గ్రామాల్లో ఏ సమస్యలున్నప్పటికీ మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. గ్రామ రెవిన్యూ సహాయకులు లేని రెవిన్యూ వ్యవస్థను చూడలేము. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎదుగు బొదుగు లేని జీవనం కొనసాగించారు. ఎన్నాళ్లీ గొడ్డు చాకిరీ అంటూ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టారు. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం విఆర్ఎల సర్వీస్ క్రమబద్ధీకరణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలో విఆర్ఎలను సర్దుబాటు చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పలు ప్రభుత్వ శాఖల్లో వారిని సర్దుబాటు చేస్తామని కెసిఆర్ ప్రకటించగా మండల స్థాయిలో వారి వివరాలు సేకరించే పనుల్లో అధికారులు ఉన్నారు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. కొన్ని మండలాల్లో వివరాల సేకరణ పూర్తి అయింది. తహసీల్దార్లు జిల్లా కలెక్టర్‌కు

2లో...



## కోదాడలో సందడి చేసిన సినీ నటి అనసూయ

**యువతి మహిళ వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్ ప్రారంభం**

కోదాడ రూరల్, మే 29 ప్రభాతవార్త : కోదాడ పట్టణంలో సోమవారం సినీ నటి అనసూయ సందడి చేశారు. పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న యువతి మహిళా వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్‌ను జ్యోతిప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. షాపింగ్ మాల్‌పై అంతస్తులో ఉన్న సరికొత్త వస్త్రాలను ఆసక్తిగా తిలకించారు. నాణ్యమైన వస్త్రాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నిర్వాహకులకు సూచించారు. కాగా భారీగా తరలివచ్చిన అభిమానుల కోరిక మేరకు పాటలకు స్టెప్పులేసి యువతలో

2లో...

## రూ.24లక్షలు గల 120 కేజీల నిషేధిత గంజాయి పట్టివేత

ఒక కియా కారు, 3 మొబైల్ ఫోన్స్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన ఏసీపీ రాజేష్‌చంద్ర



2లో...

వలిగొండ, ప్రభాతవార్త : రాచకొండ పోలీసు కమీషనరేట్ ఆదేశాల మేరకు సోమవారం భువనగిరి ఎస్‌వోటీ, రామన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో రామన్నపేటలోని అంబేద్కర్ స్థూపం వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఎంహెచ్ 25ఏడబ్ల్యూ6615 అనే నెంబర్ కియా మోటర్స్ కార్ అనుమానస్పదంగా కనిపించగా కారును ఆపి తనిఖీలు నిర్వహించారు. కారులో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు.

## దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం



8లో...

# జిల్లాలో విఆర్ఎల వివరాల సేకరణ

మొదటి పేజీ తరువాయి

అందజేశారు. విద్యార్హతల ప్రకారం వారిని పలు ప్రభుత్వ శాఖల్లో నియమించనున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. 560 విఆర్ఏ పోస్టులు ఉండగా 446 మంది పనిచేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 114 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వయస్సు మీద పడి 55 సంవత్సరాలు నిండిన వారి పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతే కాకుండా ఉన్నత విద్యార్హతలు ఉన్న వారికి పదోన్నతులు కల్పిస్తామని పేర్కొంది. విఆర్ఎలు 80 రోజులు నిరవధిక సమ్మె చేసినప్పుడు పైన పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన కోరికలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చింది. పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన పోటీ పరీక్షల ద్వారా కొంత మంది రెగ్యులర్ ప్రాతిపదికన నియామకమయ్యారు. వారి విద్యార్హతలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అదే విధంగా 2023, మే 15 నాటికి విద్యార్హతలను, వయస్సు, ఏ పద్దతిలో నియామకమయ్యారో తదితర వివరాలతో పాటు అందుకు అవసరమైన ధృవపత్రాలను కూడా పరిశీలిస్తున్నారు. అనారోగ్యానికి గురైన వారి వివరాలు, వారి కింద ఎవరు పనిచేస్తున్నారో, వారికున్న సంబంధాలు తెలుసుకుని వివరాలను పంపిస్తున్నారు. ఆయా జిల్లా కలెక్టర్ కార్యాలయాల నుండి విఆర్ఎల వివరాలు ప్రభుత్వానికి పంపిన మీదట సర్వీస్ క్రమబద్ధీకరణకు సంబంధించి ఆర్డర్స్ ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి కావడానికి కొంత సమయం పట్టనుంది. ఇదిలా ఉండగా విఆర్ఎలను ఇతర శాఖలకు పంపకుండా రెవిన్యూ శాఖలోనే కొనసాగించాలని ఆ సంఘం నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు శతవిధాలా కృషి చేస్తున్నారు. అయితే ఇప్పటికే విఆర్వోల వ్యవస్థ రద్దు అయింది. ఉన్న విఆర్ఎలను ఇతర శాఖలకు పంపితే గ్రామాల్లో ప్రజల సేవలకు ఇబ్బంది కలగనుంది. గ్రామాలోల 56 రకాల విధులను వారు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామాల్లో ప్రాధమిక సమాచారం మండల స్థాయి రెవిన్యూ అధికారులకు తెలియాలంటే విఆర్ఎలు రెవిన్యూశాఖలో ఉండాల్సిందే అంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో క్షేత్ర స్థాయిలో విఆర్ఎలు ప్రధాన భూమిక వహిస్తున్నారు. అన్ని శాఖల కార్యకలాపాల్లో భాగస్వామ్యం ఉంటున్న విఆర్ఎల పాత్ర ఎంత కీలకమో అవగతమవుతుంది. విద్యార్హతలే క్రమబద్ధీకరణకు ప్రామాణికంగా తీసుకుంటే తగిన విద్యార్హతలు లేని విఆర్ఎల కుటుంబాల్లో అర్హతలు ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలని ట్రెసా డిమాండ్ చేస్తుంది. 10వ తరగతి కంటే తక్కువ విద్యార్హతలు ఉన్న విఆర్ఎల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. విఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చి రెవిన్యూ శాఖలోనే కొనసాగించాలని ఆ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ వారం, పది రోజుల్లో సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

# రూ.24లక్షలు గల 120 కేజీల నిషేధిత గంజాయి పట్టివేత



మొదటి పేజీ తరువాయి

వ్యక్తులను ఎక్కడ నుండి వస్తున్నారు ఆరా తీస్తూ కారును తనిఖీ చేయగా కారులో ప్రభుత్వ నిషేధిత గంజాయి ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. వెంటనే కారును, వ్యక్తులను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు ఏసీపీ రాజేష్‌చంద్ర వివరాలు వెల్లడిస్తూ మహారాష్ట్ర ఉస్మానసద్ జిల్లా బర్షికు చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, వీరు రాజు, సంజయ్‌చౌహాన్, శ్రావణ్ శ్రావణ్ చునైల్, రాహుల్ షిండేలుగా గుర్తించడం జరిగిందని, వీరు ఈ గంజాయిని విశాఖపట్నంలో కొనుగోలు చేసి హైద్రాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారని, అదేవిధంగా ముంబైకు చెందిన ముక్తర్, విజయనగరానికి చెందిన మరో వ్యక్తి వీరికి సహకరించినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.24లక్షలు ఉన్నట్లు వివరించారు. వీరి వద్ద నుండి గంజాయి, మూడు మొబైల్ ఫోన్‌లు, కియా కారును అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# కోదాడలో సందడి చేసిన సినీ నటి అనసూయ

మొదటి పేజీ తరువాయి

జోష్ నింపారు. ఈ సందర్భంగా ఆమెతో సెల్ఫీలు దిగేందుకు యువకులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. అంతకు ముందు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ రిబ్బన్ కట్ చేసి షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత, నమ్మకమైన వస్త్రాలను అందించి మహిళల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కోదాడ ప్రాంతం నుండి హైద్రాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా కోదాడలోనే మగువల మనస్సు దోచే యువతి మహిళ వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అందిస్తున్న ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు కొప్పు రామారావు, తాటికొండ బద్రినాద్, అమర్‌నాథ్, బండ్ల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, ఎంపిపి చింతా కవితారెడ్డి, తుమ్మలపల్లి అజంతా భాస్కర్, చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, కొల్లా కోటిరెడ్డి, కనగాల నాగేశ్వరరావు, మదీనా మీరా తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి యువకుడు మృతి

**తుర్కపల్లి ప్రభాతవార్త :** పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుంటి గణేష్(19) రోజు మాదిరిగానే తన వ్యవసాయ బావి వద్దకు బర్లను మేపడానికి వెళ్లాడని, సాయంత్రం ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం రావడంతో చెట్టు కింద కూర్చున్నాడు. అంతలోనే పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి నాగరాజుకు ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు. గణేష్ చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరిది నిరుపేద కుటుంబమని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామసర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు కోరారు.



# ఆస్తిపన్ను వసూళ్లపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోండి : మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త :** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నివాస గృహాలకు ఆస్తిపన్నుకు సంబంధిఒంచి విధించిన ఆస్తిపన్ను హెచ్చు తగ్గులపై అభ్యంతరాలు ఉంటే పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సూచించారు. సోమవారం తన చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు పన్ను విధింపు ఉంటుందని, భువన్ యాప్‌లో సదరు ఆస్తిని పొందు పరిచి పన్ను విధించడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామ పంచాయతీ చట్టంలో ఉన్న నిబంధనల మేరకు నిర్మాణంలో ఒక ఎస్‌ఎఫ్‌టికి రూ.1050లుగా నిర్ణయించారని, ఇప్పుడు కడూఆ అదే విధంగా అమలు జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలపై అధిక భారం పడవద్దని వారి ఇబ్బందిని గమనించి మున్సిపల్ సమావేశంలో తీర్మాణించి గత ఏడాది మే 11న సిడిఎంఎకు లేఖ కూడా రాశామన్నారు. ఈ మేరకు పన్నుల విధానంలో కొన్ని సవరణలు చేస్తూ తగ్గించడం జరిగిందని, ఇంకా ప్రజలకు అనువుగా ఉండే విధంగా మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పన్ను తగ్గించే ప్రయత్నం చేస్తామన్నారు. సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌ల నాయకత్వంలో జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, సారధ్యంలో స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో సమిష్టిగా పట్టణాభివృద్ధికి కృషి చేస్తూ



ముందుకు సాగుతున్నామన్నారు. ఇటీవల మున్సిపల్ శాఖా మంత్రి కేటిఆర్ఎస్ ఇచ్చిన హామీ మేరకు రూ.25 కోట్లు మంజూరు అయి టెండర్ దశలో ఉన్నాయన్నారు. మరో రూ.25 కోట్లు త్వరలో విడుదల కానున్నాయని తెలిపారు. గతంలో మంజూరైన మరో రూ.20 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజిల నిర్మాణం వేగవంతంగా చేయడం జరుగుతున్నాయన్నారు.

# రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి

## రాష్ట్ర మంత్రి సత్యవతిరాథోడ్



**మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. సోమవారం పట్టణంలోని 13వ వార్డులో రూ.2.70కోట్ల నిధులతో నిర్మించనున్న బాలికల వసతి భవన నిర్మాణ పనులను ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.5కోట్లతో 24వ వార్డులో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాల నూతన తరగతి గదుల భవన సముదాయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకులు 75యేండ్లలో చేయలేని అభివృద్ధికి సిఎం కేసీఆర్ కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాల్లో పూర్తిచేసి చూపించారన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని, పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని కొనియాడారు. సిఎం కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామన్నారు. గత మహబూబాబాద్‌కు, నేటి మహబూబాబాద్‌కు అభివృద్ధిలో ఎంతో వ్యత్యాసం ఉందని, సిఎం కేసీఆర్ కృషితో జిల్లాను ఏర్పాటు చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, గుండా రాజశేఖర్, ఎడ్ల వేణు, బిఆర్ఎస్ నాయకులు యాళ్ల మురళిధర్‌రెడ్డి, మంగళంపల్లి కన్న, చిదిరాల శరత్, జెర్రిపోతుల వెంకన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశించిన తెలంగాణ కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

## అమరవీరుల స్థూపం ఆవిష్కరణలో

## రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కొదండరాం

**మహబూబాబాద్, మే29, ప్రభాతవార్త :** ప్రజలు, నిరోద్యుగులు ఆశించిన తెలంగాణ కోసం మనమంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని రాష్ట్ర ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కొదండరాం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాలోని కోర్టు ఎదుట నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకులు మారినంత మాత్రాన తెలంగాణలో పరిస్థితులు మారలేదని ధ్వజమెత్తారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ వచ్చాక మళ్ళీ ఇంతకంటే పెద్దపోరాటం తప్పదని ఆనాడే చెప్పాడని గుర్తుచేశాడు. స్థూపాన్ని నిర్మించుకొని ప్రారంభించుకోవడం అమరవీరులకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి విజయవంతంగా పూర్తిచేసిన మానుకోట జెఎసికి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడి మనం ఆశించిన తెలంగాణ నిర్మాణానికి ఐక్యంగా ముందుకు సాగుదామని సూచించారు. భవిష్యత్తు కార్యాచరణను గుర్తుచేసేలా స్థూపాన్ని నిర్మించారని కొనియాడారు. ఎంతోమంది అమరవీరులు త్యాగాలు చేశారని ఆ పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని గుర్తుచేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణలో ప్రజల కష్టాలు తీరలేదని, ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడం కోసం రైతన్నలు పడుతున్న గోస వర్ణనాతీతం అని, కోత పేరుతో రైతులను గోస పెడుతున్నారని ఆరోపించారు. పోటీపరీక్షల పేపర్లను అమ్ముకుంటూ విద్యను వ్యాపారంగా మార్చారని, యువత జీవితాలతో లీకెజి ప్రభుత్వం చలగాటం ఆడుతుందని మండిపడ్డాడు. తెలంగాణ రాష్ట్రం కోసం ఏ ఉద్యమ స్ఫూర్తితో పోరాడామో అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా, ఉద్యమ నాయకులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

*అనంతగిరి, మే 29 ప్రభాతవార్త*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసిన కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సంఘ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత సంవత్సరం పనిచేసిన వేతనాలు, ఈ ఏడాది రెండు నెలలకు సంబంధించిన వేతనాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన ఎండలో కూలీలు కష్టపడి పని చేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడం సరైంది కాదన్నారు. వేతనాలు సకాలంలో అందించడంలో, సౌకర్యాలు అమలు జరపడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జానయ్య, సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, వ్యకాస మండల కార్యదర్శి కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, మేట్లు కొల్లు సుబ్బారావు, నేరెళ్ల నరసయ్య, మన్నెం లింగయ్య, కలకొండ రేణుక, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి

*నడిగూడెం, మే 29 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో మండల బిజెపి సర్వసభ్య సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీ బిజెపి అన్నారు. అవినీతి పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. ముఖ్యమం త్రి కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా తయారు చేశారన్నారు. బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కోఆర్డినేటర్ వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా ఆర్‌టిఐ కన్వీనర్ రవికుమార్, నాయకులు సత్యనారాయణ, ఎస్‌కె లతీఫ్, చక్రం, పరబ్రహ్మచారి, శోభరాణి, గురవయ్య, రౌతు కళ్యాణ్, భిక్షంరెడ్డి, రవి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వేడుకలతో సమస్యలు దూరం

*కోదాడ టౌన్, మే 29 ప్రభాతవార్త*

సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టిన రోజు వేడుకలను సామూహికంగా సంఘ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచి దని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వృద్ధాప్యంలో మానసిక సమస్యలు, ఇతర సమస్యలను మరచిపోయే విధంగా చేసి మనోధైర్యం కల్పించేందుకు



ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్న కోదాడ కార్యవర్గాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కార్యదర్శి వై. లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌రావు, చిగురుపాటి వరప్రసాద్, ఎం. వెంకటేశ్వరరావు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగర్జనకు తరలిరండి

*ప్రభాతవార్త - సూర్యాపేట*



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాగర్జన సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రజాగర్జన పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పెట్రోల్, గ్యాస్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారం మోపాయన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దోరేపల్లి శంకర్, పాషా, సైదులు, శ్రీకాంత్, గోపి, హరి, సురేష్ పాల్గొన్నారు.

# నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె

*కోదాడ రూరల్, మే 29 ప్రభాతవార్త*



కోదాడ ప్రధాన రహదారిపై యువతి మహిళా వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్‌ను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ పై అంతస్తులో ఉన్న సరికొత్త వస్త్రాలను ఆసక్తిగా తిలకించారు. నాణ్యమైన వస్త్రాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత, నమ్మకమైన వస్త్రాలు అందించి మహిళల మన్ననలు పొందాలన్నారు. కోదాడ ప్రాంతం నుండి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా కోదాడలోనే మగువల మనస్సు దోచే యువతి మహిళా వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అందిస్తున్న ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ నిర్వాహకులు కొప్పు రామారావు, తాటికొండ బద్రినాద్, అమర్‌నాథ్, బండ్ల రాధాకృష్ణ, ఎంపిపి చింతా కవితారెడ్డి, తుమ్మలపల్లి అజంతా భాస్కర్, చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, కందుల చంద్రశేఖర్, వంటిపులి శ్రీను, ఖదీర్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కలుగుతాయి

*నడిగూడెం, మే 29 ప్రభాతవార్త*

మండలంలోని వల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వివివిఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను సోమవారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడంతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. గ్రామాల్లో పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండడంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక, వీరబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వల్లా నర్సిరెడ్డి, సర్పంచ్ చంద్రయ్య, నాయకులు వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు

*నడిగూడెం, మే 29 ప్రభాతవార్త*



మండలంలోని వల్లాపురం గ్రామ పరిధిలో శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహా నైవేద్య కార్యక్రమాన్ని నూకపంగు ఈదయ్య కౌసల్య దంపతులు సమర్పించారు. వారి కుమార్తె పూర్ణ తేజిత జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి సోమవారం ఆలయంలో రుద్రాభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. వెంకట్రామయ్య, రామకృష్ణ, దుస్సా ఏడుకొండలు, కవిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు బాలసుబ్రహ్మణ్యం ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి నాగేశ్వరరావు, వెంకటేశ్వం రెడ్డి, అచ్చిరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్రాములు, కృష్ణారెడ్డి, రామనర్సయ్య, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమావేశం

*ప్రభాతవార్త - సూర్యాపేట*

జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం 5:30 గంటలకు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశాలు జారీ చేశారు. ఆయా మండల పరిషత్ అధికారులకు సోమవారం ఆదేశాలు అందాయి. ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. జిల్లాలోని 23 మండలాల తహ సీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, ఎంపీవోలు, ఎంఈవోలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వైద్యాధికారులు, పశు వైద్యాధికారులు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సమా వేశానికి హాజరు కావాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

*నల్లగొండ టౌన్, మే 29 ప్రభాతవార్త*

శాంతియుతంగా 42 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఐకెపి వీవోఏలు ఛలో హైద్రాబాద్ ఇందిరా పార్కు ధర్నాకు వెళ్తున్న వారిని ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం నిరంకుశ చర్య అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యను నారబోయిన శ్రీనివాసులతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో వివోఏలను అదుపుకుని హైద్రాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారన్నారు. సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచాలని చూడడం అవివేకమన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని వేలాది మంది హైద్రాబాద్ చేరుకున్నారని ఇందిరా పార్కు ధర్నా విజయవంతమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఐకెపి వీవోఏలతో చర్చలు జరిపి కనీస వేతనం రూ. 26 వేలు, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా అర్హత కలిగిన వారిని సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# బస్సు వేళలను మార్చాలి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*

నల్లగొండ నుండి మోత్కూరు మార్గంలో రాత్రి పూట నడిచే ఆఖరి బస్సును ఎనిమిది - ఎనిమిదిన్నర సమయానికి మార్చి ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని అక్కెనపల్లి మాజీ ఎంపిటిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య నార్కట్‌పల్లి డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

సంస్థాన్‌నారాయణపురం, మే 29 ప్రభాతవార్త



టిప్పర్– స్కూటీ ఢీకున్న సంఘటనలో ముగ్గురికి గాయాలైన సంఘటన సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా బుద్దారం గ్రామానికి చెందిన మోహన్ తన ఇద్దరు కుమారులు, భార్యతో కలిసి స్కూటీపై హైద్రాబాద్‌కు వెల్తుండగా, నారాయణపురం మండల కేంద్ర శివారులోని కాటమయ్య గుడి సమీపంలో చౌటుప్పల్ నుంచి ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న నలుగురికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చికిత్స పొందుతూ పెద్ద కుమారుడు హర్షవర్ధన్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

## నూతన ఎస్ఐ రాఘవేందర్‌ను సన్మానించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

సంస్థాన్‌నారాయణపురం, మే 29 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్‌ను సోమవారం ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్, సాయికుమార్, సందీప్, సురేష్, నగేష్, సైదులు, అంబేద్కర్ తదితరులున్నారు.

## గురుకుల పాఠశాలకు చెందిన గుజ్జ విద్యార్థినీ బిందు

సంస్థాన్‌నారాయణపురం, మే 29 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని హరిజనవాడకు చెందిన ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలకు చెందిన వస్కుల బిందు ఉత్తమ ప్రతిభ కనపర్చి రిసిడెన్షియల్ పాఠశాలలో సీటు పొందారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ బిందును అభినందించారు.

## ఈదులవాడుపై కల్వర్ట నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఈదులవాడుపై నూతన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎంపిటిసి తడక పారిజాత మోహన్ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. కుంట్లగూడెం–నేలపట్ల గ్రామాల పరిధిలో ఈదులవాడు విస్తరిస్తూ 5 కిలో మీటర్ల మేర వర్షపు నీరు ప్రతి సం.రంలో నాలుగు మాసాలు వాగు పోతుందన్నారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించేలా వాగుపై బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని కోరారు.

## బీబీనగర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, మే 29 ప్రభాతవార్త

బీబీనగర్ పట్టణంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మిగిలియున్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని 7వ వార్డులో గల హై టెన్షన్ వైర్ల సమస్యను వెంటనే పరిష్కరించడానికి అధికారులతో మాట్లాడి కావాల్సిన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు



ధన్యవాదాలు తెలుపుతూ మర్యాద పూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా చేపట్టాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 29 ప్రభాతవార్త



రైతులు పండించిన పంటలను విక్రయించుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుందని, కాంటాలనే వేగవంతంగా చేసి లారీల కొరత లేకుండా చూడాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. సర్వేల్‌లో పిఎసిఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. లారీల కొరత మూలంగా ధాన్యం కాంటాలు ఆలస్యంగా జరుగుతున్నాయని, లారీల కొరత లేకుండా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బద్దం మల్లారెడ్డి, వర్ధం శేఖర్, గంట వెంటేశ్వర్లు, దోడ అనంతరెడ్డి, నలపరాజు వెంకటయ్య, చాపల వెంకటయ్య, గుజ్జ, సర్వేల్ గ్రామాలకు చెందిన రైతులు తదితరులున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన వేతనం వెంటనే అమలు చేయాలి : సిఐటియు

బీబీనగర్, మే 29 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది, కారోబార్స్, బిల్ కలెక్టర్, స్వీపర్, ఎలక్ట్రిషన్, వాటర్ మెన్, డ్రైవర్స్‌కు ప్రభుత్వం ప్రకటించిన వేతనాలను వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చశ్త్రారు. సోమవారం ఎంపిడిఓకు కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో జెఎసి ఆద్వర్యంలో సమ్మెలోకి వెళ్లడానికి సిద్దంగా ఉన్నారని ఎఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాశం బాలయ్య, మంద యాదగిరి, నాయకులు చిలివేరు రమేష్, సిహెచ్.బాలయ్య తదితరులున్నారు.

## ఆగిన లారీని ఢీకున్న మోటార్ సైకిల్

చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెల్తున్న గడుదుల బాబు(27) తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అబ్దులాపూర్ మండలం కొత్తగూడెంకు చెందిన మృతుడు తన మోటార్ సైకిల్‌పై మండలంలోని పంతంగి గ్రామానికి వెళ్లి తిరిగి కొత్తగూడెం వెళ్తున్నాడు. మల్కాపురం గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఎలాంటి సంకేతాలు లేకుండా రోడ్డుపై నిలిపాడు. నిల్చున్న లారీని మోటార్ సైకిల్ వెనుకనుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో గాయాలకు గురైన బాబును చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతుని సోదరుడు గడుదుల సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నాట్లు పోలీసులు తెలిపారు.

## దివ్యాంగులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతం

చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త



దివ్యాంగులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని డా॥ అరికపుడి రఘు, డా॥సంపత్‌కుమార్‌లు అన్నారు. సివియర్ డిసబులిటీ వెల్ఫేర్ సొసైటీ 10వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో డివిజన్ పరిధిలోని దివ్యాంగులకు ఒక్కోక్కరికి రూ.2 వేల చొప్పున నగదును అందజేశారు. నిరంతరం దివ్యాంగుల కోసం కృషి చేస్తున్న కత్తుల బాలక్రిష్ణను సత్కరించారు. దివ్యాంగులకు సేవ చేయడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జబర్దస్ కమోడియన్ వాసు, కత్తుల రాంబాబు, బత్తుల దశరథ, బత్తుల నాగరాజు, పి.యాదయ్య, రవికుమార్, సాయి, సుధాకర్, శోభ, శాంతి, మహేష్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యుడు దేవరకొండ బాబుచారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై విశ్వకర్మ మనుమయ సంఘం తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.8 వేలను సంఘం అధ్యక్షులు పంతంగి మధనాచారి సోమవారం పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ నవీన్‌చారి, కోశాధికారి కాసోజు వీరాచారి, పోలోజు శ్రీధర్‌చారి, బొల్లోజు రవికుమార్, పంతంగి నగేష్, పంతంగి శివకుమార్, పోలోజు నర్సింహాచారి, కాసోజు కనకాచారి తదితరులున్నారు.



## సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌లో సెమీ ఫైనల్‌కు చేరిన జిల్లా మహిళల జట్టు

*నల్లగొండ టౌన్, మే 29 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా ఉత్సవాల్లో నల్లగొండ జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టు సైమీ ఫైనల్‌కు చేరుకుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. జిల్లా మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు అద్భుతమైన ఆట తీరుతో సెమీఫైనల్ చేరుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు.

## సిపిఎం, సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టు

*చిట్యాల, మే 29 ప్రభాతవార్త*



సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న ఐకెపి, వివోఎలను అడ్డుకోవడమే కాకుండా సిపిఎం, సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం విచారకరమని జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు అన్నారు. సోమవారం తెల్లవారుజామున ఐదు గంటలకు తమ ఇండ్ల వద్దకు పోలీసులు వచ్చి అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లడం అన్యాయమన్నారు. నెల రోజులకు పైగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం వివోఏల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని లేని యెడల ఆందోళన, పోరాటాలు ఉధృతంగా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, మే 29 ప్రభాతవార్త*



పట్టణంలోని 8వ వార్డుకు చెందిన జిట్ట లింగమ్మ ఇటీవల మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సోమవారం లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, జిట్ట చంద్రకాంత్, ఎండి శుకూర్, దాసరి నరసింహ, జయారపు శివ, జిట్ట రమేష్, చిత్రగంటి ప్రవీణ్, గ్యార ఇస్తారి, నర్రా భిక్షంరెడ్డి, సంతు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*

క్రిమిసంహారక మందు సేవించి ప్రాణాపాయ స్థితిలో పడిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి బాలరాజును చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించిన విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆస్పత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రియాజమాన్యాన్ని కోరారు. రోడ్డు ప్రమాదానికి గురై అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన చిలుముల రవి, పన్నాల నరేష్‌లను కూడా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# బహుజన సమాజ్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

*వేములపల్లి, మే 29 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా ప్రతిరేఖ విధానాలను ఎండగట్టి బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్ ఇంచార్జి కుందార రమేష్‌లు అన్నారు. నాలుగేళ్లుగా బిసిలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలను ఏనాడు కూడా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నఫలంగా బిసిల పట్ల ప్రేమ చూపుతూ లక్ష రూపాయల సబ్సిడీ పథకాలు ఎందుకో ఇస్తున్నారో ఆలోచించాలన్నారు. బిసిల పట్ల అంత ప్రేమే ఉంటే దామాషా ప్రకారం సీట్లు



ఇవ్వాలనే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీతో బిసిల నోరుమూపించానుకోవడం ప్రభుత్వ పెద్దల అమాయకత్వానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా మరో కొత్త నాటకానికి తెర తీయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇల్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఎన్నో సమస్యలు ఎన్నో హామీలు కళ్లముందు కన పడుతున్నా మరొక కొత్త హామీ ఇచ్చి బిసిలను మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా ఇచ్చిన వన్నీ ఉచిత హామీలే అని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ గాలిబ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేయాలి

*వేములపల్లి, మే 29 ప్రభతవార్త*

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి సర్కారు అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికి తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతం చేసేందుకు కృషిచేయాలని బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రబారి గంగిడి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కొండేటి సరిత, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పందిరి భాగ్యమ్మ,



ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్, శ్రీరామోజు రవి, మల్లికంటి రమేష్, పేరబోయిన సైదులు, చింతకాయల సైదులు, పురుషోత్తం, చెవుల వెంకటయ్య, అంకెపాక అంజయ్య, మహేష్, నాగేంద్రమ్మ, బడుగుల భాగ్యరాజు, సక్కని ఉపేందర్, శ్రీకాంత్‌రెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కోలాట బృంద మహిళలకు నగదు చీరలు పంపిణీ

*వేములపల్లి, మే 29 ప్రభాతవార్త*



మండలంలోని మొల్కపట్నం గ్రామంలోని వెంకటేశ్వర కోలాట బృందం మహిళలకు సోమవారం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాట బృందంలోని ప్రతి మహిళకు రూ.750 రూపాయల విలువగల 27మందికి రూ.20250విలువగల చీరలతో పాటు రూ.5000నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు, విద్యాకమిటీ ఛైర్మన్ నాగరాజు కానుగు రాములు, భారీ లింగయ్య, బోల్లపల్లి సైదులు, సైదులు, హరీష్, వి.బాలస్వామి, పి.సైదులు, బి.వెంకటరమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలను పెంచాలి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



తమ జీతాలను సకాలంలో చెల్లించాలని, చాలీ చాలని జీతాలతో జీవనం కొనసాగించడం భారమవుతుందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలను పెంచాలని కోరుతూ మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌కు మొమోరాండంను సమర్పించారు. తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి టోల్‌ప్లాజా వద్ద విఓఎల ఆందోళన

### భారీగా నిలిచిపోయిన వాహనాలు,ట్రాఫిక్ జామ్

*మాడ్గులపల్లి, మే 29 ప్రభాతవార్త*



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 43 రోజులుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షచేస్తున్న విఎఓలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైద్రాబాద్ ఇందిరాపార్కులో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు ఆర్‌టిసి బస్సులలో వెళ్తుండగా పోలీసులు మాడ్గులపల్లి టోల్ ప్లాజా వద్ద అడ్డగించారు. విఓఎల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి సంఘీభావం ప్రకటించారు. విఓఎల ఆందోళనతో టోల్‌ప్లాజా వద్ద వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## పార్టీ నాయకుణ్ణి పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



కంటి గాయంతో బాధపడుతున్న మండలంలోని పల్లె పహాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్మెకోలను రాంరెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య సోమవారం పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ శంకర్, మాజి సర్పంచ్ సత్తమ్మ, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో సోమవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏ.ఈ.ఓ భావన, ఫీల్డు ఆఫీసర్ రాజ్‌కుమార్ హాజరై వారు మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించి ,అయిల్ ఫామ్ సాగును విస్తరించే దిశగా రైతులకు సబ్సిడీ మీద మొక్కలు అందజేయటంతో పాటు 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ పరికరాలు అందజేత,మొక్కలు నాటినప్పటి నుండి 4 సంవత్సారాల వరకు ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున నిర్వాహన ఖర్చులు చెల్లించడంతో పాటు ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలుగా పలు రకాల పంటలు వేసుకోవచ్చుని.దీనితో రైతులు అదనపు ఆదాయం పొంద వచ్చని అన్నారు. నాటీన 4 సంవత్సరాల నుండి30 సంవత్సరాల వరకు నికర ఆదాయం లబిస్తుందని తెలిపారు.ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ,భానవ ,ఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కమార్ రైతులు ,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

**-ఎంపిపి మారు సాయిరెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా జూన్ 2 నుండి 22వరకు నిర్వహించే కార్యక్రమాలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై ఎంపిపి మారు సాయిరెడ్డి అధ్య ర్యంలో సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి



మారు సాయిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ సందర్భంగా జూన్ 2న అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాల్లో ముఖ్యంగా గ్రామ స్థాయిలో జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం, జూన్ 15న ఊరూరా చెరువుల పండుగ, జూన్ 19న తెలంగాణ హరితోత్సవం, జూన్ 22న అమరుల సంస్మరణ దినోత్సవంలను గ్రామ స్థాయిలో తప్పక నిర్వహించాలని తెలిపారు. మిగతా కార్యక్రమాలు నియోజక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించ బడుతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ కె.భీమేష్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఎంపిఓ ఎ.మహేశ్వర్, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచా యితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాలలో, మురికి కాలువల్లో చెత్తను పారవేయరాదు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 4వ వార్డులో తడి, పొడి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్ సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు ఆనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు,మజిబ ్, నిజాం, వార్డు ఆఫీసర్ డి.నరేష్, సిఒలు గంగారాణి, జ్యోతి, ఆర్పి సుజాత, పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను అడ్డుకున్న ॥వ డివిజన్ ప్రజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల వెడల్పు విస్తరణ కార్యక్ర మంలో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సిబ్బం దితో 11వ డివిజన్ సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందు సంజయ్ నగర్ బస్తీ లోకి



వచ్చారు. 50 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా స్థాని కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ నేతృత్వంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్పరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఇళ్లకు నష్టం కలగ కుండా 40 పీట్లు రోడ్డుకు విస్తరణ పనులు చేయాలని, దానికి ప్రజలందరూ సహకరిస్తారని, మేయర్‌తో మాట్లాడి పనులు నిలిపివేయించారు. ఇక్కడ ప్రజల స్థితిగతులను పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూల్చకుండా 40 ఫీట్లతో విస్తరణతో రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కార్పొరేటర్, మున్సిపల్ కమీషనర్ కోరారు. కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు కలువల కొమురయ్య, బొడ్డు రాజేశం, ఈగ సంపత్, భూపాల దుర్గయ్య, కలవల రాఘవులు, శనిగరపు రవి కిరణ్ తదితరులున్నారు.

## ఘనంగా వాసవి మాతా దేవాలయం 44వ వార్షికోత్సవం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి మాతా 44వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు భాస్కర శర్మ, బాలకృష్ణ శర్మలు పుణ్యాహవచనం, బ్రహ్మాది మండల స్థాపన, అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం, పుర్ణాహుతి, మంగళహరతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, కోట కిరణ్, బాశెట్టి హరీష్, మంచాల శ్రీమాన్, ముక్క మృత్యుంజయ్, బండారి మారుతి, చిలమంతుల శివ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి చల్లని చూపులు రామగుండం ప్రజలపై ఉండాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ప్రజలపై అయ్యప్ప స్వామివారి చల్లని చూపులుండాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రదాత ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలోని ప్రజలందరూ స్వామివారి ఆశీస్సులతో సుబిక్షంగా వర్ధిల్లాలని, వారికి ఎలాంటి కష్టాలు రాకుండా స్వామి వారు చూసుకోవాలని అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్టనలో భాగంగా కేరళ తంత్రీ సజీవ నంబూద్రి గురుస్వామి స్వామివారికి మహాకుంబాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో గత వారం రోజులుగా పలు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, అయ్యప్ప కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, కందెం సురేష్, విజయేందర్ రెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, పాశం శ్రీనివాస్ యాదవ్, కొండ్ర స్టాలిన్ గౌడ్, పోగుల వీరారెడ్డి, దేవనపల్లి చక్రపాణి, బైరి నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, శేఖర్, నరేందర్, కొమురయ్య, విష్ణు భక్తులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన విశ్వకర్మ సంఘం నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును రాష్ట్ర విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 10న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న విశ్వబ్రహ్మణ ఆతీ ్మయ సమ్మెళనానికి జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ముఖ్య అతిథిఆ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు వడ్ల హనుమండ్లు, కనపర్తి సత్యనారాయణ, లక్కాకుల సద్గురు, కోటగిరి దశరథం, విజయ్, గాలిపెల్లి నాగరాజు, శ్రీరామోజి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురైన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై గాయపడగా సోమవారం బాదితుడిని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం తీసుకోవాలని అందుకోసం అయ్యే ఖర్చును సిఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయిస్తానని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బాదితుడి ఆరోగ్యం మెరుగయ్యే వరకు అండగా నిలుస్తానని తెలిపారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపల్లి సుగుణమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలి ఇంటికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అంత్యక్రియలు నిమిత్తం ఆమె భర్త పోచమ్మ కు రెండు వేలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచాడు. ఆయన వెంట వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, చింతల రాజయ్య, బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌తో తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన ఇంటిని హ్యూమన్‌రైట్స్ సందర్శన

దంతాలపల్లి, మే29, (ప్రభాతవార్త)

మండలకేంద్రంలో ప్రమాదవశాత్తు కాలిపోయిన ఇంటిని సోమవారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఇండియా అధ్యక్షుడు మంగళపల్లి హుస్సెన్ సభ్యులతో కలిసి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సుటి ఉపానమ్మ, భర్త పెద్ద వెంకటస్వామి, కుమారుడు భాస్కర్‌లు ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంటికి నిప్పు అంటించారని వారు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. ఇంటితోపాటు మొత్తం సామాను కాలి బూడిదైందని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకొని వారికి భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు చార్ల లక్ష్మణ్, తూర్పాటి వేణు, బోడ మూర్తి ఆశీర్వాదం, గోపాలు, సాయి, భూతం సాయి, ఉపాను, ప్రసాద్, గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఎఫ్ సదుపాయాల అవగాహన శిబిరం

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :



పిఎఫ్ ఖాతాదారుల సమస్యల పరిష్కారం కోసం పిఎఫ్ కార్యాలయం కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో రీజినల్ పిఎఫ్ కమిషనర్ ఎస్ తానయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య హైస్కూల్ నిధి ఆప్కే నికెట్ 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.రామాచారి మాట్లాడుతూ ప్రతినెల 27వ తేదినా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి సేవలను పిఎఫ్ ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు పవన్ కుమార్,రమేష్,పలువురు పిఎఫ్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

పాలకుర్తి, (ప్రభాతవార్త)



మండలంలోని బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో సోమవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్నూర్, బసంతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్లు సరళ, హరిత, సాయిసూర్య నేతృత్వంలో ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదంలో ఉన్న వారికి సిపిఆర్ ఏ విధంగా నిర్వహించాలనే దానిపై వైద్యులు వివరించారు. మనుషుల ప్రాణాలు చాలా విలువైనవి కాబట్టి ప్రతీ ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని, ప్రాణాలను రక్షించాలని, అది మనం చేసే పెద్ద ఉపకారమని డాక్టర్ సాయి సూర్య అభిప్రాయ పడ్డారు. ఎంపిడిఒ లలిత తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 4న ఛలో కొత్తగూడెం

### - ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, (ప్రభాతవార్త)

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిడికె 1వ ఇంక్లయిన్‌లో కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదకొండవ వేజ్‌బోర్డు ఒప్పందం పరిష్కారం కోసం ఎఐటియుసి కృషి చేసిందని, కార్మికులకు లాభం చేకూర్చే ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు. జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, కలవేని రాజేష్, ఉప్పులేటి తిరుపతి, ఆర్జీ 1 బ్రాంచి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనిగల శ్రీనివాస్ తదితరులున్నారు.

# జగిత్యాలలో ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాల,(ప్రభాతవార్త) :



తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఆవిర్భావ వేడుకలు సోమవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి. టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన జరుగగా ధరూర్ క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోగ రమేష్ మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎపిటిఎఫ్ నుంచి టిపిటిఎఫ్ ఏర్పాటు అయ్యిం దన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశామ న్నారు. అవసరమైన సమయాల్లో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టి చురుకైన పాత్ర పోషించా మన్నారు. సామాజిక స్పృహ, చైతన్యం కల్గిన ఏకైక సంఘం టిపిటిఎఫ్ అని మరింత బలోపేతం చేయాల్సి న అవసరం ఉందని రమేష్ అన్నారు. ఎప్పటికీ టిపిటిఎఫ్ వారసత్వాన్ని టిపిటిఎఫ్ కొనసా గిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించ వలసిన అవసరం ఉందని రమేష్ అన్నారు. వేసవి సెలవులు ముగియక ముందే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని, బదిలీలు చేయలేని పక్షంలో కనీసం ఆడ్ హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలు ఇతర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోగ రమేష్, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సుధ రాజేందర్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్‌వి సత్య ప్రకాష్, కూర గాయల చంద్రశేఖర్, ఎడ్ల గోవర్ధన్, జిల్లా కార్య దర్శులు ఎ.లక్ష్మీనరసయ్య, రాచమల్ల మహేష్, అప్పాల గంగయ్య, వేముల సుధాకర్, ఎండి ఫక్రుద్దీన్, వివిధ మండలాల బాధ్యులు బీర్నేని రాజిరెడ్డి, గొల్లపల్లి సత్యనారాయణ, చిలుక రవీందర్, కొత్త రామ్‌కుమార్, లావుడ్య రాజయ్య, చిలువేరి కృష్ణ రాజన్, ఎక్కలదేవి రవి, మిట్టపెల్లి రాజ శేఖర్, గుగులోతు రాజేష్, అశోక్, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై కుక్కల దాడి

ధర్మపురి,(ప్రభాతవార్త) :



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఓ బాలికపై కుక్కలు దాడి చేయడంతో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి చెందిన బొల్లారపు ఐశ్వర్య అనే చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి. దాంతో ఆమెకు ముఖంపై గాయాలు అయ్యాయి. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడి నుండి జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## ఈపిఎఫ్‌పై అవగాహన సదస్సు

పాలకుర్తి, (ప్రభాతవార్త)

కేశోరాం కర్మాగారంలో సోమవారం ఈపిఎఫ్ఒపై ఈపిఎఫ్ అధికారులు



సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపిఎఫ్ఓ అధికారి ఏనుదు మోహన్ రెడ్డి హాజరై కార్మికులకు ఈపిఎఫ్‌పై వివరించారు. కార్మికుల సమస్యలపైన ఆయన వారికి వివరించారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆన్‌లైన్ క్లెయిమ్‌లు, ఈపిఎఫ్ సేవలు, రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ వర్తింపు, లైవ్ సర్టిఫికేట్ వంటి అంశాలపైన ఏనుగు మోహన్ రెడ్డి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈపిఎఫ్ అనేది ప్రతీ ఒక్కరికి అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈపిఎఫ్ఓ అధికారులు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సంగారెడ్డి గోవింద రావును సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంపెనీ ప్లాంట్ హెడ్ మండల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు కంపెనీ అకౌంట్స్ డిజిఎం త్రిపాటి, హెచ్ఆర్ మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

గోదావరిఖని, (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్ర వరంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో రామగుండం టిడిపి నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, కంది చంద్రయ్య, ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, సుందిళ్ల స్వామి, సుబ్బారావు, అనిల్ కుమార్, రామగిరి రాజేశ్వరీ, కుమార్, రాకేష్ తదితరులున్నారు.

## వర్కర్స్ క్లబ్ కార్యదర్శిగా పోతుల ప్రసాద్ నామినేట్

పాలకుర్తి, (ప్రభాతవార్త)



కేశోరాం సిమెంట్ కర్మాగారంకు చెందిన వర్కర్స్ రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా యూనియన్ జాయింట్ సెక్రటరీ పోతుల ప్రసాద్‌ను నామినేట్ చేశారు. సోమవారం యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ తీర్మాణం మేరకు పోతుల ప్రసాద్‌ను క్లబ్ ప్రధాన కార్యదర్శిగా నామినేట్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. గతంలో వర్కర్స్ క్లబ్‌కు ఎన్నికలు ఉండేవి. అయితే యూనియన్‌కు అనుబంధంగానే ఉన్న వర్కర్స్ క్లబ్‌కు ప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా నామినేట్ చేయడం జరిగింది. వర్కర్స్ క్లబ్ కార్మికులకు సంబంధించిన రిక్రియేషన్, ఆటల పోటీలతోపాటు లేడీస్ క్లబ్ ఆటలను నిర్వహిస్తుంటుంది. కాగా ప్రసాద్ వర్కర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నామినేట్ అయిన సందర్భంగా తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వవేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌లకు ఆయన తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో క్లబ్‌ను మరింత బలోపేతం చేసి మంచి గుర్తింపు తీసుకు వస్తానని ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, (ప్రభాతవార్త)



రామగుండం నియోజక వర్గంలోని అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన 85 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సోమవారం రాత్రి గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. మంచి నాయకత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పీటిసి ఆముల నారాయణ, పాలకుర్తి ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, పెద్దపల్లి ఎంపిటిసి కొలిపాక శరణ్య మధూకర్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటేష్, ధర్మాజీ కృష్ణ, గుమ్ముల రవీందర్, బండారి ప్రవీణ్, తుంగపిండి సతీష్, కార్పొరేటర్ నీలం పద్మ గణేష్, నాయకులు ఇంజపురి నవీన్, తిరుపతి నాయక్, కొల్లూరి సతీష్, గుండా రవీందర్ తదితరులున్నారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

**ప్రజలు బీఆరెస్ వైపే ఉన్నారు మూడోసారి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం; మంత్రి గంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి**



**రామన్నపేట, మే29 ప్రభాతవార్త :** గత 10ఏండ్లలో అన్ని రంగాల్లో పురోగతి సాదించి దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. రామన్నపేట-చిట్యాల ప్రదాన రహదారిలో గల స్దానిక నలందా జూనియర్ కళాశాల నుండి సిరిపురంకు వెళ్ళే రహదారి వరకు సుమారు 9కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం శంకుస్దాపన చేశారు. అనవతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ పాలనలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో అబివృద్ధి చెందాయని, కళ్యాణలక్ష్మి, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయ, 24గంటల విద్యుత సరఫరా, రైతుబంధు, రైతుభీమా, అన్నిరకాల పింఛన్లు లాంటి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాలను చూరగొన్నాడని తెలిపారు. ఒకప్పటి పాలపనకు ఇప్పటి కే.సీ.ఆర్ పాలనకు ఎంతగానో తేడా ఉందని, ఎన్నో ఏళ్ళుగా జరగని అభివృద్ధి బీఆరెస్ పాలనలో ప్రజలు చూస్తున్నారని, మళ్ళీ తిరిగి మూడోసారి కూడా బీఆరెస్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. నకిరెకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంతో శ్రమిస్తున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తుందని, కొందరు ప్రతిపక్షాలు బీఆరెస్ ప్రభుత్వం చేపడ్తున్న సంక్షేమ పథకాలను చూసి తట్టుకోలేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్టానికి నరేంద్రమోడి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కే.సీ.ఆర్ చేపడ్తున్న సంక్షేమ పథకాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని వారి పాలనలో ఉన్న గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ లాంటి డబుల్ ఇంజన్ సర్కార్‌లో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఏ ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేక పోయారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకులు కే.సీ.ఆర్‌ను విమర్శించడం తప్ప ప్రజల స ంక్షేమం పట్టదని, ఇలాంటి వారు ఏమొఖం పెట్టుకుని ప్రజల వద్దకు వెళతారని ప్రజలు వారిని చీదరించుకుంటున్నారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ డీ లిమిటేషన్‌లో భాగంగా నియోజవర్గం కోల్పోయిన ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఆలేరు ప్రాంతానికి తరలించిన పీ.ఆర్ డీ.ఈ కార్యాలయాన్ని తిరిగి మండల కేంద్రానికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ఆశీర్వాదంతో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో రామన్నపేట మండల అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూర వుతున్నాయని సుమారు 9కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు, కే.సీ.ఆర్ చేపడ్తున్న సంక్షేమ పథకాలను ఇక్కడి ప్రాంత ప్రజలకు అంధిం చాలని బంగారు తెలంగాణలో భాగస్వాములుగా ఉండాలనే బీఆరెస్‌లో చేరానని అనుకున్నట్లుగానే ఈ ప్రాంత డెవలప్‌మెంట్ అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జెడ్.పి.టీ.సి పున్న లక్ష్మీజగన్ మోహన్, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతి, సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, బీ.ఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, కడమంచి సంద్యస్వామి, ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, వేమవరం సుధీర్‌బాబు, కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి ఆమేర్, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు బొక్కా మాధవరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అద్యక్షులు పోతరాజు సాయి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## బాలికలకు వృత్తి శిక్షన మహిళలు ఆర్ధిక స్వావలంబన సాధించాలి -కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి ప్రభాతవార్త :** బాలికలు వృతి శికణలో నైపుణ్యం సాధించాలి, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ నేపధ్యంలో ప్రత్యేక నిధుల ద్వారా జిల్లాలోని 15 ఉన్నత పాఠశాల విద్యార్ధినులకు బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామంలోని మహిళలకు మొత్తం 30 కుట్టుమిషన్లు మంజూరు చేశారు. బాలికలు విద్యార్థి దశ నుండే వృతి శికణా తరగతుల ద్వారా నైపుణ్యతను సాధించడంతో వారు భవిష్యత్తులో సుస్థిరతను సాధించగలుగుతారు. మహిళలు స్వయం ఉపాధి పొంది ప్రతి అవసరానికి కుటుంబం మీద ఆధారపడకుండా ఆర్థిక స్వావలంబన సాధించుటకై జిల్లాలోని విద్యార్థినిలకు మహిళలకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా 25 ఎస్సీ సంకేమ శాఖ ద్వారా 5 కుట్టు మిషన్లు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డిఆర్డిఓ ఎఫ్ఎసి నాగిరెడ్డి, ఎస్సీ సంకేమ శాఖ అధికారి జైపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## మోత్కూర్ మండల రెడ్ క్రాస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మోత్కూరు ప్రభాతవార్త :** స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడంలో రెడ్ క్రాస్ సొసైటీ ముందుండాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహరెడ్డి కోరారు. సోమవారం మోత్కూరు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడంలో, రక్తదాతలను ప్రోత్సహించడంలో, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంలో, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంలో రెడ్ క్రాస్ ముందుండాలని కోరారు. మోత్కూరు మండల రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఓ.నత్యనాద్; ఉపాధ్యక్షులుగా ముప్ప వెంకటరెడ్డి, కార్యదర్శిగా మెట్టు ముంగేష్, కోశాధికారి బుస్స రవి, క్యాంపుల చైర్మన్ చేపూరి అనిల్, డైరెక్టర్లుగా డాక్టర్ చంద్రమౌళి, బాలెముల మధు, డాక్టర్ మధు, ఎస్.భాస్కరాచారి, చాడ మంజుల, పోచం ప్రవీణ్, డి.అశోక్, చేత రాశి అంజయ్య, ఎండి.అహ్మద్, టి.ఉప్పలయ్య, గనగాని నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, పన్నాల శ్రీనివాసరెడ్డి, జి.ప్రసాద్, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు బీసు మచ్చగిరి, కే.నర్సి రెడ్డి, కే.నర్సయ్య, ఎస్.వెంకన్న, జి.రామచంద్రు గౌడ్, సుబ్రహ్మణ్య శర్మ, సోమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి మే 29 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోదీతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యం

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శృతి**



**రామన్నపేట, మే29 ప్రభాతవార్త :** ప్రదాని నరేంద్ర మోదీతోనే దేశ అబివృద్ధి సాద్యమని బి.జె.పి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బంగారు శృతి తెలిపారు. స్దానిక జె.పి గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన బి.జె.పి జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడుతూ మోదీ హయాంలోనే అభివృద్ధి దిశ దశ పూర్తిగా మారిపోయిందని, కేంద్రం అందిస్తున్న నిధులతోనే తెలంగాణలో అబివృద్ధి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ 9సంవత్సరాల పాలన పూర్తైన సందర్బంగాఈ నెల 30న ఐదు విభాగాలుగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, తెలంగాణలో బీఆరెస్ ప్రభుత్వానికి చాలా వ్యతిరేకత ఉందని, కే.సీ.ఆర్ పాలన పూర్తిగా అవినీతిమయంగా మారిందన్నారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ఓటు బ్యాంకును పెంచాలని, బండి సంజయ్ నాయకత్వంలో తెలంగాణలో బి.జె.పి జెండా ఎగురవేయడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అద్యక్షులు పి.వి శ్యాంసుందర్, నాయకులు కాచం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, నల్ల నర్సింగరావు, నకిరెకంటి మొగులయ్య, తాటిపాముల శివకృష్ణగౌడ్, గర్దాసు సురేష్, కన్నెగంటి వెంకటేశ్వరాచారి, నకిరెకంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా అనంతుల చంద్రయ్య



**నూతనకల్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిననేమిల గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షుడిగా అనంతుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా అనంతుల మల్లయ్య, సభ్యులను ఎన్నుకున్నామని తెలిపారు. నూతన కమిటీని ఎన్నికల అధికారి కృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 27 ఏళ్లకు కలుసుకుని... జ్ఞాపకాలను గుర్తు చేసుకుని

*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*



వారంతా కలిసి చదువుకున్నారు... చదువు పూర్తి అయిన తరువాత విడిపోయి 27 ఏళ్లకు ఒక్కచోట కలుసుకుని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పట్టణ కేంద్రంలో బిఎన్‌రెడ్డి గార్డెన్స్‌లో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు తమకు పాఠాలు భోదించిన ఉపాధ్యాయులు రంగరాజు లక్ష్మీనర్సింహరావు, నారాయణరావు, రాంప్రసాదలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. నాటి తరగతి గదుల్లో చేసిన అల్లరి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. ఒకరికొకరు పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్యయాదవ్, ఏరుకొండ నర్సింహ, సుంకరబోయిన నర్సింహ, ఎల్లంకి లింగస్వామి, వనమాల రమేష్, పాలకూరి నర్సింహ, బొడ్డు శ్రీను, పాకాల మల్లేష్, మెరుగు లింగస్వామి, పల్లపు రాములు, ఫవీన్, సరోజ, జుబేదా, పద్మ పాల్గొన్నారు.

## స్నేహితునికి కుటుంబానికి సాయం

*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*



చనిపోయిన స్నేహితుని కుటుంబానికి ఆయన స్నేహితులు అండగా నిలిచారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన చిన్నం బీరయ్య ఇటీవల హఠాన్మరణం చెందారు. ఆయనకు భార్య బీరమ్మ, ఇద్దరు కుమార్తెలు దివ్య, వైష్ణవిలు ఉన్నారు. వెలిమినేడు ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో బీరయ్యతో పాటు పదవ తరగతి చదివిన ఆయన మిత్రులు తోటి స్నేహితుల నుండి సేకరించిన రూ. 73 వేలు నగదును బీరయ్య కుటుంబానికి సోమవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెరుకు పాండు, బొంతల నరేందర్‌రెడ్డి, నాతి శ్రీనివాస్, బుట్టి వెంకటేష్, మాంకాల శేఖర్, మాంకాల లింగస్వామి, కానుగుల నవీన్, కంచుకొమ్ముల శ్రీను, బద్దం మల్లేష్, ఆరూరి నర్సింహ, గోలి ఆంజనేయులు, మహ్మద్, నిరంజన్, నోముల రాంకుమార్, ఈశ్వర్, బ్రహ్మచారి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు జీవితంలో భాగం కావాలి

*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*



యువత జీవితంలో ఆటలను ఓ భాగం చేసుకోవాలని తద్వారా క్రమశిక్షణ, పట్టుదల అలవడుతుందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో జిల్లా యువజన క్రీడా సాధికారక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాకీ ఉచిత శిక్షణ శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించారు. క్రీడాకారులకు పండ్లు, అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి రోజు గంటసేపు చెమటోడ్చాలన్నారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసిన డివైఎస్‌వో మగ్బూల్ అహ్మద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయులు కొండ పరమేష్, సుంకరి మల్లేష్, వెలుగు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి రావాణా సౌకర్యం కల్పిస్తున్నాం - చిరుమర్తి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



ప్రతి గ్రామానికి పట్టణాలతో రవాణా పరంగా అనుసంధానం అది కూడా నాణ్యమైన రహదారులతో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. 5.30 కోట్ల వ్యయంతో చిట్యాల నుండి జువ్విగూడెం, వని పాకల, మాంద్ర, తిరుమలగిరి గ్రామాల మీదుగా షాపల్లి వరకు ఆర్ అండ్ బి బిటి రోడ్డు మరమ్మత్తు పనులలో భాగంగా సోమవారం జువ్విగూడెం గ్రామపరిధి వరకు 85 లక్షల వ్యవయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఆయన జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామంలో కూడా నాణ్యమైన రోడ్లను వేసి ప్రజలకు సౌకర్యవంతంగా అభివృద్ధి పథంలో నడపడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. నియోజక వర్గం మొత్తంలో కూడా సిసి రోడ్డు లేని కాలనీలు ఎక్కడా లేవని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సూదిరెడ్డి ప్రేమలత, తిరుమలగిరి సర్పంచ్ బోడ యల్లమ్మ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ చైర్మన్ ఆదిమల్లయ్య, ఎంపిడిఓ యాదయ్య, డిఈఈ మిర్జా బేగ్, ఏఈఈ ఉప్పల సంతోష్, గ్రామస్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



ప్రజలకు ఎన్నో విధాలుగా సలభ్యంగా ఉండడమే కాకుండా అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించే విధంగా స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఎంతో కృషి చేసి మంజూరు చేయించిన రోడ్డు విస్తరణ పనులను ఆయన సోమవారం పరిశలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. విస్తరణ పనులను పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీలకు ధీటుగా నార్కట్‌పల్లి మండల కేంద్రాన్ని తీర్చిదిద్దాలని ఆయన అధికారులు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. ఏఈఈ ఉప్పల సంతోష్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహకరించాలని, తమ తమ స్థలాలను ఖాళీ చేయాలని, ఉన్న స్థలాన్ని తమకు అనుకూలంగా పునర్ నిర్మించుకుని అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, డిఈఈ మిర్జా బేగ్, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు: ఎమ్మెల్యే చిరుమర్తి





*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వనిపాకల గ్రామం నుండి నార్కెట్‌పల్లి మండలం జువ్విగూడెం వరకు రూ. 5.30 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు ఆయన సోమవారం వనిపాకలలో శంఖుస్థాపన చేసి మాట్లాడారు. అనంతరం సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వనిపాకల గ్రామానికి చెందిన 1వ, 7వ వార్డు సభ్యులు కట్టంగూరి సతీష్, శివకోటి సతీష్ యాదవ్‌లతో పాటు నాయకులు దుర్గం శ్రీశైలం, మేడి నరేష్, లింగస్వామి, దుర్గం మంగమ్మ, నడింపల్లి సత్తమ్మ బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ చాపల సతీష్, నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, ఏళ్ల సత్య నారాయణరెడ్డి, మేడి ఉపేందర్, ఆవుల నర్సింహ, జనిగే దివ్య, పీకే వేణు, యాదయ్య, కిరణ్, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రాంపల్లికి విద్యుత్ పరికరాలు మంజూరు

*చిట్యాల రూరల్, మే 29 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జూన్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ - మారెమ్మ అమ్మవార్ల కళ్యాణం, బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో సౌకర్యాలు కల్పించేందుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక నిధుల నుండి గ్రామానికి విద్యుత్ నియంత్రికలు, స్తంభాలు, వీధిలైట్లను మంజూరు చేశారు. వీటిని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన ప్రాధమిక పాఠశాల విద్యార్థులు

*నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త*



ఇటీవలి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండలంలోని యల్లారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. పరీక్షల ఫలితాల్లో దండు విగ్నేష్, దండు సిద్ధు, రొడ్డ విశ్వతేజ, పందిరి సరయు, ఒరుగంటి మని, పెంజర్ల అక్షిత్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకులంలో సీట్లు సాధించినందుకుగాను పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించి ఉన్నత విద్యతోనే సమాజంలో మార్పు మొదలవుతుందని అభినందించారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామప్రజలు మనస్పూర్తిగా ఆకాంక్షిస్తూ అభినందించారు.

# ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

**- ఉపాధి అక్రమాలపై విచారణ జరిపించాలి**

**- వ్య.కా.సం నేత ధనుంజయనాయుడు**

*హుజూర్‌నగర్‌రూరల్ మే 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పని చేస్తూ విధుల్లో నుంచి తొలగింపబడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం సూర్యపేజ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం శ్రీనివాసపురంలో ఉపాధి పనులు పరిశీలించిన తర్వాత ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం నుంచి ఈరోజు వరకు ఫీల్డ్ అసిసె ్టంట్ లేకపోవడం వలన ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగడం లేదని, 2019నుండి ఇప్పటి వరకు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండానే ఉపాధి హామీపథకం పనులను ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి చెప్పినట్టుగానే పనులు జరుగుతున్నాయని 2019 నుండి 2021 వరకు అర్హతలేని వ్యక్తి ద్వారా పనులు చేయిస్తున్నారని,గ్రామంలో పని చేసిన శ్రమశక్తి సంఘాలకు వేతనాలు రావడం లేదని తమ దృష్టికి వచ్చిందని వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 ఆగష్ట్ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి విధుల్లోకి తీసుకుందని, సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టె ంట్‌ను కూడా తిరిగి



విధులలోకి తీసుకోవాలని చెప్పినప్పటికీ అమలు కాకపోవడం విడూ ్డరంగా ఉందన్నారు. 2003వ సంవత్సరంలో గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి 186 మందికి పట్టాలు ఇచ్చారుకానీ ఇంతవరకు స్థలం హద్దులు లబ్దిదారులకు చూపించలేదనా ్నరు. ఇటీవల 294 మందికి మళ్లీ పట్టాలు ఇచ్చారని, కేవలం నెంబర్లు వేసి కాగితాలు ఇస్తున్నారు తప ్ప ఫీల్డ్ మీదకువచ్చి స్థలం చూపించలేదన్నారు. ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలు కేటాయించి ప్రభుత్వంవారిని ఆదుకోవాలని డిమాండ్‌చేశారు.

# ఉపాధి పనుల్లో వేగం పెంచాలి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, మే 29 ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవిలో మండలంలోని చేపట్టే ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాతూ పంచాయతీ కార్యదర్శులు నిర్ణీత సమయంలోగా దినసరి పారిశుద్ధ్య నివేదికను పంపడంతో పాటు వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ప్రతి పంచాయతీలో ఉపాధి హామీ కూఈల రిపోర్టింగ్‌ను పెంచి పని ప్రదేశాల్లో నిర్ధేశిత కొలతల ప్రకారం పనులు చేయించి గరిష్ట వేతనం పొందేలా చూడాలన్నారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా హరితహారంలో ప్రత్యేక శ్రద్ద వహించాలని, నర్సరీలో గ్రీన్‌ప్లాన్ ప్రకారం



నూరుశాతం మొక్కలు మొలకెత్తించడం సంరక్షణ చేపట్టడంతో పాటు స్మశానవాటికలో మౌళిక సదుపాయాలు కల్పించి క్రీడా ప్రాంగణం పనులను సకాలంలో పూర్తి చేయాలన్నాఉ. వర్మికంపోస్టుని వినియోగంలోకి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఇంచార్జి ఎపిఓ కళావతి, టిఎలు, పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు లక్ష్యసాధన ముఖ్యం

**- డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**

*చింతలపాలెం మే 29 ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థికి లక్ష్యసాధన ప్రాముఖ్యం అని నిపుణులు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో ఫాదర్ బాల అల్లం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రముఖ నిపుణులు, మైండ్ పవర్ అవార్డ్ గ్రహీత డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని మాట్లా డుతూ వ్యక్తిత్వ వికాసం దా ్వరా విద్యార్థులకు, యువతకు జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వవికాసం గురించి అవగాహనసదస్సు నిర్వహించారు. విద్యార్థులు, యువత శక్తి యుక్తులను కలిగి ఉండాలని, వాటిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకున్నపుడు ఫలితాలు సకె ్సస్‌గా మారతాయన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యాన్ని నిర్ధేశించుకొని లక్ష్యసాధనదిశగా కృషి చేయాలన్నారు. కలలను లక్ష్యాలుగా చేసుకుంటే



నిజాలవుతాయి, నిజాలను అలక్ష్యం చేస్తే సక్సెస్ కలగానే మిగిలిపోతుందన్నారు. అందుకే ప్రణాళికాబద్ధమైన లక్షా ్యన్ని ఏర్పరుచుకోవాలని హితవు పలికారు. యువతకు, విద్యారు ్థలకు ఒక అవకాశం కలిగించి వారిని విజయంవైపు నడిపించే ఉద్ధేశ్యంతో ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఫాదర్ బాల అల్లం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ పుష్ప, ఫాదర్ ప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.

# సామూహిక హరే రామ నామ జప యజ్ఞం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం విశేషమైన రోజు సందర్భంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం సామూహిక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్కుడు భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరి రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణప్రసాద్ శర్మ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. నంగునూరు రాజు, బుడుమ సత్య నారాయణ, నాళ్ళ శేఖర్, బెజుగం చంద్రశేఖర్, బిర్రు శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, ఆనందం, భద్రయ్య, ఎక్కలదేవి నర్సింలు, మహిళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు. మొదటగా ఆలయ అర్చక స్వాములు ఉత్తమ వైదిక పురోహిత నంది అవార్డు గ్రహీత, చలివేదుల వెంకటరామకృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలను నిర్వహించారు.



ప్రసాద దాతలుగా పెళ్లిరోజు పురస్కరించుకొని నంగునూరు రాజు రితిక దంపతులు నంగునూరు సోమయ్య ప్రణవి పెద్దకూతురు సహస్ర పుట్టినరోజు సందర్భంగా భక్తులకు ప్రసాదం అందజేశారు. వారికి నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వధూవరులను ఆశీర్వదించిన శానంపూడి సైదిరెడ్డి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలోని మిట్టగూడెంలో జరుగుతున్న గుగులోతు రవినాయక్ నవ్యల వివాహరిసెప్షన్‌కు ముఖ్య అతిధిగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర ్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 29 ప్రభాతవార్త*



రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని వేపలసింగారంలో రైతు సమన్వయసమితి రా ష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ క్యాలెండర్‌ను ఆవిష ్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హుజూర్‌నగర్ నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు మంజూరు చేయించాడన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ఆయకట్టు చివరిభూములకు నీరందించేందుకు కొత్త లిఫ్టల ఏరా ్పటు, ముకా ్త్యల బ్రాంచ్‌కెనాల్ 13వ బ్లా ్లక్‌కు మరమ్మతులు, సిసి లైనింగ్ ఏరా ్పటు నిధులు విడుదల చేశారన్నారు. రైతుబంధు, రైతుబీమాలాంటి పథకాలు రైతు సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, గోపిరెడ్డి రాజమోహన్‌రెడ్డి, స్వాముల బ్రహ్మారెడ్డి హరిలీల పాల్గొన్నారు.

# గీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా అనంతుల చంద్రయ్య

*నూతనకల్ 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చిననేమిల గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామశాఖ అధ్యక్షుడిగా అనంతుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా అనంతుల మల్లయ్య, సభ్యులను ఎన్నుకున్నామని తెలిపారు. నూతన కమిటీని ఎన్నికల అధికారి కృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యగిరీశుని దర్శించుకున్న కంచర్ల రామకృష్ణారెడ్డి



*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరిలక్ష్మి నర్సింహస్వామి దేవాలయాన్ని సోమవారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మత్స్యగిరీశుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశిర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, పొలేపాక సత్యనారాయణ, పల్లెర్ల రాంచందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల్లో అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షించేది లేదు:

*నకిరేకల్, మే 29, ప్రభాతవార్త:*

నకిరేకల్ మండలం నోముల గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న పెద్ద చెరువును నేడు ఇరిగేషన్ ఏఈ, డిఈ, తహశీల్దార్ మరియు గ్రామ ప్రజలతో నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు కలిసి వెళ్లి పరిశీలించారు. అడ్డువస్తే మాపై టిప్పర్లు ఎక్కించి చంపుతామని, మాకు అందరి అండదండలు వున్నాయని బెదిరిస్తున్నారని ఎంపిపితో ప్రజలు తమగోడు చెప్పుకున్నారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పల్లెలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కృషి చేస్తుంటే ఇలా మట్టిని అక్రమ రవాణా చేసి చెరువులను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసం అని మట్టితరలింపులో ఎవ్వరి హస్తం వున్న సరే క్రిమినల్ కేసులు పెట్టడం, ఇరిగేషన్ యాక్ట్ ప్రకారం ఎంత క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారో లెక్కతేల్చి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో ప్రసాద్ నాయక్, ఇరిగేషన్ డిఈ భూషణచారి, ఇరిగేషన్ ఏఈ పాండు, పంచాయితీ సెక్రటరీ రమేష్, గ్రామ ఎంపిటిసి సభ్యురాలు సామ మల్లమ్మ, సామ రవీందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా వైఎస్సార్ సిపి తెలంగాణ పార్టీ

## వైఎస్సార్ సిపి తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి

## డాక్టర్ ఏపూరి సోమన్న

*తుంగతుర్తి 29 ప్రభాతవార్త*

నిరుపేదలకు అసహాయులకు సేవ చేయడంలో తమ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని వైఎస్సా ర్ సిపి తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఏపూరి సోమన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురై బాధపుడుతున్న వారితో పాటు అనారోగ్యంతో మరణించిన పలువురి కుటుంబాలకు ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు. ఈ మేరకు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న చీకటి మల్లయ్యను పరామర్శించి పది వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అంతేకాక అనారోగ్యంతో మరణించిన చింతకుంట్ల లాలయ్య, చింతకుంట్ల లక్ష్మి దశదిన కార్యక్రమంలో పాల్గొని తన వంతుగా ఒక్కొక్కరి కుటుంబాలకు తలా రూ.5000 ఆర్థికసాయం అందజేసి వారి కుటుంబాలకు అండగా



ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సా ర్ సిపి మండల పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల పరమేష్, చింతకుంట్ల సైదులు, మాచర్ల ఉపేందర్, జలగం కళ్యాణ్, మందుల యాదగిరి, మాచర్ల గణేష్, చింతకుంట నాగేష్, చింతకుంట్ల శ్రీను, దీలిప్‌నాయుడు, మందుల రాము, రిషి, ప్రేమ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు సకల సౌకర్యాలు కల్పించాలి

*దామరచర్ల మే 29 ప్రభాతవార్త*

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు నీరు, నీడ, ప్రయాణ సౌకరా ్యలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మం డల కేంద్రమైన దామరచర్లతో పాటు కొ ం డ్రపోల్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న తరుణంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష ్యంగా వ్యవహరించాయన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా బడ్జెట్‌లో నిధులు తగ్గించి కూలీలకు వేతనాలు చెల్లించడంలో కూడా జాప్యం చేస్తుందన్నారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీలలో విలీనమైన గ్రామాలలో ఉపాధి హామీ ప ్నులు కల్పించడం లేదన్నారు. ప్రభుత్వం నిర్ణయించినట్లు రోజుకు రూ.272లు కూలీ రావాల్సి ఉన్నా కొలతల కారణంగా రూ.100- 150 వచ్చే పరిస్థితి నెలకొందన్నారు. కూలీలకు ఆటోఛార్జీలు, వేసవి అలవెన్స్ లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని ప్రభుత ్వం పనులు చూపించలేని దగ్గర జాబ్‌కార్డు ఉన్న కూలీలకు నిరుద్యోగభృతి చెల్లి ంచాలని డి మాండ్ చేశారు. పనిదినాలను 200 రోజులకు పెం చాలని, పనులు చేపట్టే సమయంలో ప్రమాదం



జరిగితే రూ. 5 లక్షలు చెల్లించాలని, చనిపోతే రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విధంగా బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. జూన్ 5వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సమస్యలపై పోరాడాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు పిల్లుట్ల సైదులు, జిల్లా నాయకులు బొడ్డు బాలసైదులు, మండల అధ్యక్షులు పాక గోపి, హనుమంతు, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, పరంగి సైదులు, కవిత, అరుణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అలయాల నిర్మాణాలకు విరాళాలు, బాధిత కుటుంబాలకు అర్థిక సహాయం

*హాలియా, ప్రభాతవార్త. మే 29:*

బుసిరెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అనుముల మండలం హజారీగూడెం గా్రమంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం, 1,05,116లు, పేరూరు గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ చెన్నకేశవ స్వామి అలయ నిర్మాణంలో అల మొదటి ద్వారంకి అయ్యే ఖర్చును సోమవారం విరాళంగా అందజేశారు. అదే విధంగా మదారిగూడెం గ్రామానికి చెందిన మామిడి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో 10వేలు, హజారీగూడెం గ్రామానికి చెందిన కొండేటి సైదులు 10వేలు, పురం హరితకి 10వేలు, సంకటి పెద్ద మల్లయ్యకి 10వేలు రూపాయల అర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు అర్థికంగా సహాయం చేయడానికి బుసిరెడ్డి ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి నిరుపేదలకు అసరాగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం అయా గ్రామాల అయాల కరపత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, ఎన్‌అర్ఐ



కొంపల్లి శ్రీనివాస్, పెద్దవూర ఎంపీపీ సలహాదారులు చెన్ను సుందర్‌రెడ్డి, యడవల్లి దిలీప్‌రెడ్డి, సుదారాణినాగరాజు, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సీఐ అంజనేయులు, ఎన్నమల్ల సత్యం, జమీన్‌జలీల్‌ఫాషా, ఈర్ల రామకృష్ణ, అదాసు విక్రమ్, మోహన్‌నాయక్, పసుల ప్రసాద్, మనాది పురుషోత్తం, షేక్ మక్బూల్, జానీపాషా, మన్నెం వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, జానపాటి బుగ్గయ్య, కుంటిగొర్ల శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, వెంకన్న, పుల్లయ్య, శీలం రామయ్య, ప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనాథ్, నాగార్జునరెడ్డి, బుర్రి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏ ముందస్తు అరెస్ట్

*పెన్‌పహాడ్, మే 29, ప్రభాతవార్త:*



మహిళా పొదుపు సంఘాలలో విదులు నిర్వహిస్తున్న వీఓఏలు వారి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం తమ సమస్యల సాధనకై హైదరాబాద్‌లోని చలో అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్న మండల వీఓఏలను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం అధ్యక్షులు దూత శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం కోసం నిరంతర పని చేస్తూన్నా తమ సమస్యల సాధనకు ప్రభుత్వం కృసి చేయ్యక పోవడంతో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తమ హక్కులను కళారాస్తూ ముందస్తుగా అరెస్ట్ చెయ్యడం అమానుషమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏ మసనం మధు, జానయ్య, మామిడి నిర్మల, రమణ, కళావతి, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

## సుమారు లక్షయాభై వేల ఆస్థి నష్టం

*పెన్‌పహాడ్, మే 29, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధంమైన ఘటన మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దూపహాడ్ గ్రామానికి చెందిన రైతు దొంగరి అరవింద్ పశువుల మేతకోసం 12 ఎకరాలు గడ్డికట్టలు కట్టించి వాము వేసుకోవడం జరిగింది. సోమవారం ప్రమాద వశాత్తు గడ్డివాముకి మంటలు అంటుకొని సుమారుగా 500 గడ్డి కట్టలు కాలిపోయాయి. ప్రభుత్వ అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు సుమారుగా లక్షయాభై వేల రూపాయలు ఆస్థి నష్టం జరిగినట్టు బాదితులు తెలిపారు.

## అంధత్వ నిర్మూలనే కంటి వెలుగు లక్ష్యం:

## వైస్‌చైర్మన్ కోటేశ్వర్‌రావు



*మిర్యాలగూడ క్రైం, మే 29 ప్రభాతవార్త*

అంధత్వ నిర్మూలనే కంటి వెలుగు లక్ష్యమని మిర్యాలగూడ మున్సి పల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు) అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని 21వ వార్డు గాయత్రినగర్, మోడిప్రాపర్టీకాలనలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరవతో ప్రతి పల్లెల్లో, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వయోజనులైన వారందరిలో కంటి సమస్యతో బాధపడుతున్న వారు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే అవసరమైన వారికి ఉచితంగా మందులు, అద్దాలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, పూలమ్మ, మంజుల, సరస్వతి, కాలనీవాసులు శ్రీనివాస్‌రావు, బిక్కి నరేందర్‌బాబు, సజ్జల రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మురళి, సురేష్, నర్సి ంహ్మారావు, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, సుదర్శన్, గురుమూర్తి, హరి, బండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డాన్స్ మాస్టర్ ఆదినారాయణ కుటుంబం కొరకు చేయూత



నాగార్జునసాగర్, మే29, ప్రభాతవార్త:
నాగార్జునసాగర్ పైలాన్ సిబ్బంది బ్యాంక్ కాలనీలో ఘనంగా శ్రీ విఘ్నేశ్వర కళా పరిషత్ అధ్యక్షులు దండు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా ఆర్కెస్ట్రా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీసన్న, మత్స్య, పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కారే రమణ కార్యదర్శి తాతారావు పాల్గొన్నారు. ఆదినారాయణ డాన్స్ మాస్టర్ గత కొద్ది రోజుల క్రితం మరణించిన సందర్భంగా ఆ కళాకారుని కుటుంబం ఆర్థిక సహాయం కొరకు విఘ్నేశ్వర కలాపరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. మత్స్యకారుల తరపున రూ. 5వేలు ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించడం కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషమని అన్నారు. ఈరోజుల్లో కలలు అంతరించిపోతున్న సమయంలో తన వంతు కృషిగా వికలాంగులు, అంద కళాకారుల కొరకు ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శి సిఐని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ప్రొప్రైటర్ దండు నాగేశ్వర్‌రావు, మోహన్‌రావు, నాగూర్ కాలనీ వాసులు పుష్పాటి రాజు, అప్పల రాజు, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల నాయకులపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి



మేళ్ళచెరువు మే 29 ప్రభాతవార్త
మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో, ధర్నా, నిరసనల సభలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మోతె మండలంలో ప్రజాసంఘాల నాయకులు మట్టపల్లి సైదులు, గోపాలరెడ్డిలపై దాడి చేసిన పోలీసులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్‌రూం ఇండ్ల ఎంపికలో జరిగిన అవకతవకలపై పేదలకు న్యాయం చేయాలని, అర్హులైన నిరుపేదలకే డబల్‌బెడ్ రూంలు కేటాయించాలని ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై ప్రజల పక్షాన పనిచేస్తున్న నాయకులపై దాడులు చేయడం అన్యాయమని ఖండిస్తునా న్నమన్నారు. ఈ కార్య క్రమాలలో గుండు సైదులు, వెంకటమ్మ, పద మ్మ, లింగమ్మ, రాములు, సైదమ్మ, మరియమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముగిసిన బంగారు మైసమ్మ వేలంపాటలు

## - రూ.62 లక్షల 21 వేయి ఆదాయం

దామరచర్ల మే 29 ప్రభాతవార్త
మండలంలో ప్రసిద్ధిగాంచిన కళ్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఏడాదికాలంపాటు కొబ్బరికాయలు అమ్ముకొనుట, కొబ్బరిచిప్పలు, తలనీలాలు సేకరించుట, మొక్కుబడిగా వచ్చిన దున్నపోతులను సేకరించుకొనుటకు సోమవారం దేవాదాయ ధర్మాదాయశాఖ డివిజన్ ఇన్స్‌పెక్టర్ పి.రమేష్ పర్యవేక్షణలో వేలంపాటలు నిర్వహించారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు గాను రూ.15 లక్షల 21 వేయి, దున్నపోతుల సేకరించుకొను హక్కుకొరకు రూ.31 లక్షల 50 వేలు, పూలదండలు అమ్ముకొనుటకు రూ.1లక్ష 74వేలు, కొబ్బరిచిప ్పలు సేకరించుకొనటకు రూ.2 లక్షల 76వేలు, తలనీలాలు సేకరించుకొనుటకు రూ.5లక్షల 80వేలు, లడ్డుప్రసాదాలు అమ్ముకొనుటకు రూ.5 లక్షల20 వేలు వేలంపాట ద్వారా వ్యాపారులు దకి ్కంచుకున్నారని, జూన్ 1వ తేది నుండి వచ్చే సంవత్సరం మే 31 వరకు సంవత్సరంపాటు వేలంపాట దకి ్కంచుకున్న వారు వ్యాపారం నిర్వహించుకోవచ ్చని ఆలయ కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ ధీరావత్ భాష్యనాయక్‌లు తెలిపారు. వేలంపాట సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు జరగకుండా వాడపలి ్ల ఎస్‌ఐ మామిడి రవికుమార్, మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మాలోతు జనార్ధన్, ఎంపిటిసి శారద, జడ్పిటిసి గౌరవ సలహాదారు ఆంగోతు హాతీరాం, కోట్యానాయక్, బీమా, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లింగానాయక్, ఎర్రానాయక్, మహాంకాళి జానకిరాములు, రాజేష్, సేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు



మేళ్ళచెరువు మే 29 ప్రభాతవార్త
స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, అన్న ప్రసా ద వితరణ, గుడిసేవలు, విశేషఅర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య ్య క్రమాలలో అన్నప్రసాద వితరణదాతలు స్థానిక ఎస్‌ఐ సురేష్‌యాదవ్ శోభారాణి దంపతులను, సత్యశ్రీ నిత్య కుమార్తెలను ఆలయమర్యాదలతోఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధి కారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

దామరచర్ల మే 29 ప్రభాతవార్త





రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సిఎం కప్ క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచి మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయా ్యరు. కబడ్డీ పోటీలకు మండలకేంద్రానికి చెందిన గాలం వేణుయాదవ్, వాలీబాల్ రాష్ట్రస్థాయి క్రీడలకు దామరచర్లకు చెందిన గడ్డం నగేష్, వాడపల్లికి చెందిన వేముల నరేష్‌లు ఎంపికయ్యారు. రాష్ట్ర రాజధానిలోని సరూర్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో నల్లగొండ జిల్లా జట్టు తరపున పాల్గొ నన్నున్నారు. మండలానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల పలు రాజకీయ పార్టీల నాయకులు వారికి అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరింత ప్రతిభ కనబరిచి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు.

# మండల సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి

మేళ్ళచెరువు మే 29 ప్రభాతవార్త
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండలస్థాయి కార్యదర్శుల సమావేశంలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సే న్ మాట్లాడుతూ ఈనెల 30వ తేది మంగళవారం ఉదయం మండలపరిషత్ కార్యాలయంలో జరుగు మండల సర్వసభ్య సమావేశంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తప ్పనిసరిగా పాల్గొనాలని కోరారు. అన్ని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రభుత్వ, ప్రజా సంక్షేమ పథకాల గురించి, ప్రజా సమస ్యల గురించి చర్ ్చించాలని అన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఓజో ఫౌండేషన్ చేయూత



, నేరేడుచర్లటౌన్ మే 29 ప్రభాతవార్త
నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బచ్చలకూరి భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఓజో ఫౌండేషన్ చైర ్మన్ పిల్లుట్ల రఘు 50కిలోల బియ్యం, రూ.5వేల నగదు ఇవ్వగాఓజో ఫౌండేషన్ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కుక ్కల వెంకన్న మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ, అగ్రవర్ణాలలోని పేదలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని రఘుకు అన్ని వర్గాలవారు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లావుల శివశంకర్, మన్నెం వేణు, పాల్వాయి మధు, శ్రీను, చందు, సురేష్, వెంకట్, మహేష్, శ్రవణ్, రత్న, అంజి, గోపి, సాయి, రూపాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మే29, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామానికి చెందిన డబ్బు నరసింహ ఆదివారం సాయంత్రం వడదెబ్బకు గురికావడంతో మృతి చెందారు. అట్టి విషయం తెలుసుకున్న ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్ళి మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మంచికంటి ప్రసాద్, మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, నల్ల వెంకటయ్య, బుసిపాక రమేష్, కొండ్రపల్లి గిరి, దండు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తనల భక్తి గీతాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**దేవరకొండ,29మే,ప్రభాతవార్త:**

దేవరకొండ పట్టణానికి చెందిన బండారు వనజ కుమార్ రచించిన సంకీర్తనల భక్తి గీతాలు పుస్తకాన్ని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సోమవారం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రతి ఇంటిలో అలవోకగా భక్తిగీతాలు పాడుకునే విదంగా ఉందన్నారు. ఎంతో మేధోమధనం చేసి పుణ్య క్షేత్రాలు సందర్శించి పాటలు రాయడం సంతోషకరమని ఇలాంటి మరెన్నో పుస్తకాలు రచించాలని అన్నారు. బండారు వనజకుమార్‌ను అభినందించారు. కవులు, కళాకారులను ప్రోత్సహించాలని, ప్రజల్లో స్ఫూర్తిని నింపి సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి కవులకే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సాంస్కృతిక సాహితి సమైఖ్య అధ్యక్షులు వివి రామరావు, ,కార్యదర్శి వనం చంద్రమౌళి, వై8 టివి చైర్మన్ సిఈవో భాష్యం యాద మోహన్, బండారు సుజాత శేఖర్, నీల పాండరయ్య, పానుగంటి మల్లయ్య, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యం

**-కార్మికులను మోసం చేస్తున్న జాతీయ సంఘాలు**

**-హెచ్‌ఎంఎస్ అధ్యక్షులు రియాజ్**

**నస్పూర్, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యమని గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధమని హెచ్‌ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అన్నారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు విషయంలో కంపెనీకి జాతీయ సంఘాలైన ఏఐటియూసి, సిఐటియు, బిఎంఎస్ అమ్ముడు పోయాయని, వేజ్ బోర్డు అగ్రిమెంట్‌లో కార్మికులకు నష్టం జరిగేలా ఏఐటియుసి, సిఐటియు, బిఎంఎస్‌లు వ్యవహరించాయని తెలిపారు. గతంలో కంటే తక్కువ శాతానికి అగ్రిమెంట్ చేసి గనుల పై చారిత్రాత్మకమైన అగ్రిమెంట్ అంటూ ఎలా చెబుతున్నారని, అంకెల గారడి తప్ప ఏమీ లేదన్నారు. కార్మికులను మోసం చేయడంలో ఏఐటియుసి, సిఐటియు పోటీ పడుతున్నాయని, బినామీ కాంట్రాక్టుల కోసం కార్మికులకు అన్యాయం చేశారని తెలిపారు. అగ్రిమెంట్ విషయంలో సింగరేణి సంస్థకు తొత్తులుగా మారి కార్మికులకు నష్టం చేశారని, గోబెల్స్ ప్రచారం పై చర్చకు సిద్ధమన్నారు. సిఐటియు, టిఆర్ఎస్ పార్టీకి బిటీం లాంటిదని, ఏఐటియుసి కార్మికుల సమస్యలపై కాకుండా వారి ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతుందన్నారు. డిప్యూటేషన్, మెడికల్ బోర్డు లాంటి కార్మికుల సమస్యలపై మాట్లాడడానికి ఏఐటియుసి ఎందుకు ముందుకు రావడం లేదన్నారు. ఓట్లు, సీట్లు తప్ప వీరికి కార్మికుల సమస్యలు పట్టవన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే వెంటనే



ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికలకు అన్ని యూనియన్లు భయపడుతున్నాయని, వీటి ప్రభావం, సాధారణ ఎన్నికలపై పడుతుందనే భయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విభాగం అధ్యక్షులు నారాయణ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, సెక్రటరీ అనిల్ రెడ్డి, నాయకులు గోళ్ళ సత్తయ్య, నర్సయ్య, కొమురయ్య, సందీప్, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలకు అర్హత పరీక్ష రద్దు చేయాలి

**హాజీపూర్, ప్రభాతవార్త**



ఆశ కార్యకర్తలకు అర్హత పరీక్షను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సోమవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని చందనాపూర్ గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా వైద్య శాఖ సుపరిడెంట్ విశ్వేశ్వర్ రెడ్డికి పలు డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని ఇప్పుడు ఆశలకు పరీక్షా పెట్టి అందులో మార్కులు వస్తేనే సర్టిఫికేట్ ఇచ్చి రానివారిని ఉద్యోగంలో నుంచి తొలగిస్తామని ప్రభుత్వం అనడం సరికాదన్నారు. కనీస వేతనం 18000 జీతం పెంచి ఫిక్స్డ్ వేతనం అమలు చేయమాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలను పారితోషికం లేని అదనపు పనులు చేయించవద్దని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. ఆశ కార్యకర్తల అర్హత పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షా రద్దు చేయాని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, ఆశ యూనియన్ అధ్యక్ష కార్యకర్తలు సమ్మక్క, శోభ, ఆశ కార్యకర్తలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మందమర్రి, ప్రభాతవార్త**



సోమవారం మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ మందమర్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సోషల్ వెల్ఫేర్ యాక్టివిటిలో భాగంగా ఈ రోజు సారంగపల్లి గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలీకె వ్యాధులు బీ.పీ షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు



నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని గ్రామస్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, డాక్టర్ పి.జనార్ధన్, సింగరేణి మెడికల్ క్యాంపు సిబ్బంది, సారంగాపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సెండాఫ్ చెప్పిన వేదాసు

**నకిరేకల్, మే 29 (ప్రభాతవార్త**



భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమెరికా పర్యటనకు వెళ్తున్న ఆయనను సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కుమారుడు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదాసు శ్రీధర్ శంషాబాద్ విమనాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి సెండాఫ్ చెప్పారు.

# సాయిలింగి వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

తాంసి ప్రైమరీ స్కూల్‌లో హెచ్‌గా పని చేసిన కౌసల్య పోలీసు కానిస్టేబుల్ గోవింద్‌రావు దంపతుల మనవడు అశ్విక్ పవార్ మొదటి జన్మదిన వేడుకలను తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో నిరాడంబరంగా జరిపించారు. వృద్ధులకు బట్టలను పంపిణీ చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. అశ్విక్ పవార్ తండ్రి కార్తిక్ పవార్ పూణేలో ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఈకార్యక్రమంలో వారి తల్లిదండ్రులు కార్తీక్ పవార్- శ్వేతాలతో పాటు వారి కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**కొండమల్లేపల్లి, మే 29 (ప్రభాతవార్త**



యువత క్రీడల్లో రాణించాలని ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దేవరోనితండాకు చెందిన యువ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడలతోపాటు విద్యలో రాణించాలని అన్నారు. క్రీడలతో యువత మధ్య స్నేహభావం పెపొందుతుందని అన్నారు. క్రీడలు శారీరకధారుడ్యం తోడ్పడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో దేవరోనితండా సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్; ఎంపిటిసిలు రమావత్ జగన్‌నాయక్, జాగాటి సుమలత భాస్కర్, మంగ్యా నాయక్, ఎండి ఖధీర్, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌పార్టీలో చేరికలు

*చింతపల్లి,29మే,ప్రభాతవార్త:*

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయిన దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామంలో పలువురు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22ఏండ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బిఆర్ఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతోపాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదన్నారు. జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసిందన్నారు.బిఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులను కోరారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్ల పాలనలో అబ్బురపరిచే ప్రగతి సాధించామని అన్నారు.ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.పార్టీలో చేరినవారిలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి మల్లేష్, బిజెపి మాజి గ్రామశాఖ అధ్యక్షుడు పుప్పాల జంగయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మహేష్, బూడిద శ్రీశైలం, బూడిద శ్రీను,ముచ్చర్ల వెంకన్న,ముచ్చర్ల శంకరయ్య, ముచ్చర్ల అంజయ్య, జినుకుంట్ల సత్యనారాయణ, పగడాల వెంకటయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా



మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్ర శేఖర్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు మాస బాస్కర్, ఉడుత అక్రమ్, అండేకార్ వెంకటేష్; పొగాకు శ్రీశైలం, కేతావత్ శ్రీను నాయక్, కేశగోని రవీందర్,మర్ల వెంకటయ్య, ఎండి ఖాలేద్, రమావత ˈమాంతత్య నాయక్, ముద్దం కష్ణయ్య, రాములు, నక్కమోని పరమేష్; సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళం

*దేవరకొండ,29మే,ప్రభాతవార్త:*

సృష్టిలో ఆధ్యాత్మికతను మించిన ఆనందం మరొకటి ఉండదని అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు.సోమవారం ఉమ్మడి ముదిగొండ గ్రామ పంచాయితి పరిధిలోని జర్పుల తండాలో శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి తన వంతు విరాళంగా 50వేల రూపాయల చెక్కును దేవాలయ సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తితో వ్యవహరించాలని కోరారు. భక్తితోనే ముక్తి లభిస్తుందని అభిప్రాయపడ్డారు. దేవాలయం కోసం అహర్నిషలు శ్రమిస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. ప్రజలు కూడా తమ శక్తికొలది అమ్మవారి దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేస్తే ఎంతో మేలు అవుతుందని కిషన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో నేనావత్ కుమార్ నాయక్,జరుపుల కోటేష్ నాయక్, బిచ్చనాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, కృష్ణ నాయక్, శంకర్



నాయక్, శివ, కళ్యాణ్ కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జూన్ 30వరకు మహాజన సంపర్క్ యోజన

*కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త*

భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం కొండమల్లేపల్లి మండలకేంద్రంలో అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా మే 30 నుంచి జూన్ 30వరకు మహాజన సంపర్క్ యోజన నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ప్రతి గడపకు కార్యకర్తలంతా కలిసి ప్రచారం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు శివకర్ బాబులాల్, యూమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు భూతరాజ్ భరత్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి జితేందర్, కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు



తమ్మడబోయిన తారయ్య, గుద్దేటి యాదయ్య ఎర్ర వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు కొండమీది మల్లేష్, పరమేష్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

*కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త*

గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జడ్‌పిటిసి సలహాదారుడు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని 8,9,10 వార్డులలో జడ్‌పిటిసి నిధులతో అండర్ డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అధికారంలో గ్రామాలకు పల్లెలకు మహర్ధశ వచ్చిందని అన్నారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో గ్రామాలు, పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పట్టణంలోని 8,9,10 వార్డులలో జడ్‌పిటిసి నిధులతో అండర్ డ్రైనేజీ పనుల చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో



వార్డు సభ్యులు బొడిగె శంకర్‌గౌడ్, జవహర్‌నాయక్, తోటపల్లి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు, గొగికార్ పవన్‌కుమార్, శ్రీనివాసులు, సిరందాసు రవి, వస్కుల వెంకటేశ్, కూన్‌రెడ్డి రమేష్, మాధవ్‌రాజు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణలో పాల్గొన్న బిల్యానాయక్

*దేవరకొండ,29మే,ప్రభాతవార్త:*



మండలంలోని గొట్టిముక్కల గ్రామపంచాయితీ పరిధిలోని జర్పుల తండాలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అమ్మమ్మ రుక్కమ్మ, తాతయ్య బిచ్చ నాయక్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోమవారం టిపిసిసి మెంబర్, కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ పాల్గొన్నారు.విగ్రహా ఆవిష్కరణ అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్‌లాలు నాయక్, నేనావత్ కిషన్‌నాయక్, కొర్ర నాగరాజు, జైపాల్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కలియుగ హరిహర క్షేత్ర వేడుకలు

*చింతపల్లి,29మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం వింజమూరు గ్రామం నాగార్జున సాగర్ హైవేపై నూతనంగా సువిశాల ప్రదేశంలో నిర్మితమైన శ్రీ కలియుగ హరిహర క్షేత్ర దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఆలయాన్ని వ్యవస్థాపకులు కావేటి ఫకీరా యాదమ్మ ఆధ్వర్యంలో మహాప్రతిష్టా మహోత్సవం,తదితర పూజా కార్యక్రమాలు సోమవారం నుండి బుధవారం వరకు వేద పండితులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా సోమవారం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతులు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరే జనార్ధన్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాసవీమాత వార్షికోత్సవ కార్యక్రమాల్లో భక్తులు, సంఘం ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

## అనాధలకు అండగా అన్నేపర్తి జ్ఞాన సుందర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండలం చిర్రగూడూర్ గ్రామంలో బొడ్డు నాగయ్యలక్ష్మి దంపతులు చనిపోయారు. ఇటీవల తండ్రి చనిపోయిన పిల్లలను ఎవరైనా ఆదుకోవాలని సోషల్ మీడియాలో వచ్చిన సమాచారానికి స్పందించిన జ్ఞానసుందర్ పిల్లల గణేష్, కావ్య, సంపత్‌లను తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాధలుగా మారిన పిల్లలను టీపీసీసీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ ఓదార్చి సోమవారం అనాధ పిల్లలకు అండగా రూ.5వేలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అమ్మ నాన్నలు చనిపోయి అనాధలుగా మిగిలిన పిల్లలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నేపర్తి జ్ఞానసుందర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమనారాయణ, వల్లంభట్ల రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల(సీఐటీయు) సమ్మె నోటీసు ఎంపీడీఓకు అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన వాగ్దానాల అమలును విస్మరించిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టే సమ్మె నోటీసును సోమవారం ఎంపీడీఓ. గీతారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి ఎల్లమయ్య మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారానికి తలపెట్టే సమ్మెను గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి యాదయ్య, ఇంజమూరి స్వామి, ఉక్కుర్తి రాములు, మారబోయిన జనార్ధన్, హేమలత, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూపతి ఎల్లయ్య, కుందేళ్ళ రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన కట్కూరి మల్లారెడ్డి కుమారుడు కట్కూరి విజయ్‌కుమార్‌రెడ్డి(కుషాయిగూడ శ్రీ రాంబేకరి యజమాని) సోమవారం రెండు కుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడ్ల శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తాండూర్ రవి, గడ్డం కపిల్, భూపతి బాబురావు, రాసమల్ల కరుణాకర్, రాసమల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలంటూ దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ సోమవారం 293వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యు వకులు, పెద్దలు బింగి లక్ష్మి, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, బురెల శ్రీనివాస్, అడెపుభాస్కర్, శ్యామల పరమేష్, గోళి కిరన్, కలకుట్ల కొమురయ్య, కొమ్మగాని శాంతయ్య,బల్ల నరహరి, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల బలరాజు, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎలిగేటి మహేష్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి నేత జిట్టా ఆధ్వర్యంలో అలాయి-బలాయి కార్యక్రమం

భువనగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్లు అయిన సందర్భంగా ఉద్యమకారుల అలాయి బలాయి కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన భువనగిరి పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో ప్రజల కల సహకారం అయ్యిందా అనే అంశంపై ఆటపాట మాట ముచ్చటగా సభ కొనసాగనుందని వెల్లడించారు. మలిదశ ఉద్యమానికి వేదికగా నిలిచిన బెల్లీ లలితకళ ప్రాంగణంలో సభ జరగనుందని ఈ సభకు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొంటారని భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, బీజేపీ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈట రాజేందర్, బూర నర్సయ్య గౌడ్, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు జూపల్లి కృష్ణారావు, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులతోపాటు మేధావులు, విద్యావంతులు పాల్గొననున్నారని జిట్టా తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం టిఆర్ఎస్ కాస్త బిఆర్ఎస్ అయ్యింది తప్ప సామాన్యులకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. తొమ్మిదేళ్లను దశాబ్ది ఉత్సవాలుగా పిలుపుస్తూ నయవంచనకు కేసీఆర్ తెలిపాడని నిషితంగా విమర్శించారు. అనంతరం చలో భువనగిరి గోడపత్రికను జిట్టా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ గౌడ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి: చిగుళ్ల లింగం

రాజాపేట ప్రభాతవార్త:

జూన్ 4వ తేదీన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జనను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. సోమవారం రాజాపేటలో గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ.. దేశంలోని, రాష్ట్రంలోని ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు ఎల్ఐసి, రైల్వే టెలికాం, విమాన సంస్థలు, నౌకాశ్రయం, ఆయిల్ కంపెనీ, రక్షణ పరిశోధన రంగాలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పెట్రోల్ రూ.59, డీజిల్ రూ.40, వంట గ్యాస్ సిలిండర్ రూ.500 సామాన్యులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని, అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్‌తో జరుగుతున్నటువంటి ఈ బహిరంగ సభలో వేలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, దయ్యాల సిద్దులు, బొడ్డుల ఆదినారాయణ, నంద మల్లేశం, రచ్చ నర్సింలు పాల్గొన్నారు.



## మహిళా కార్మికులకు ఘన సన్మానం

వలిగొండ ప్రభాతవార్త:



మేడే ముగింపు ఉత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని టేకులసోమారంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మేడే ఉత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరించి, గ్రామపంచాయతీ కార్మికురాలును, అంగన్వాడీ టీచర్లను, ఆశవర్కర్లను, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సీపీఎం ఆధ్వర్యంలో రెకల లక్ష్మమ్మ, జానకి రామయ్య జ్ఞాపకార్థం సన్మానించి ఒక్కొక్కరికి 5కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ, ఈర్లపల్లి ముత్యాలు, చేగూరి నాగేష్, దండే నర్సిరెడ్డి, దేశపాక రవి, యాదిరెడ్డి, తండ వెంకటేశం, నరహరి, చేగూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందానికి దైద ఆర్థిక సహాయం

కట్టంగూర్, మే 29 ప్రభాతవార్త

కోలాట బృందానికి గజ్జల కొనుగోలు కొరకు నిధులను సమకూర్చి, వారికి చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్. ఈమేరకు సోమవారం ఆయన మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో కోలాటం నేర్చుకుని స్వయం ఉపాధి పొందుతున్న కోలాటం బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వారికి గజ్జల కొనుగోలు నిమిత్తం రూ.15,116లను అందజేసి వారికి తోడ్పాటునందించారు. వారిని ఉద్దేశించి దైద రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధి అవకాశాలను మెరుపర్చుకోవాలని, స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. కోలాట బృందానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, వార్డుసభ్యులు కాపుగంటి గోపి, ఊట్కూరి లక్ష్మీశ్రీను, కోలాట బృందం సభ్యులు ఊట్కూరి జ్యోతి, మేడి భద్రమ్మ,ఈశ్వరమ్మ, వెంకమ్మ, సుజాత తపాల్గొన్నారు.



# ప్రగతిని చాటేలా దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతకుమారి వెల్లడి



**ప్రభాతవార్త – సూర్యాపేట :** జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ప్రగతిని చాటేలా నిర్వహించాలని చీఫ్ సెక్రటరీ శాంతకుమారి పేర్కొన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌లతో ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, అదనపు కలెక్టల్ పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అధికారులు ప్రణాళికను తయారు చేసుకుని గ్రామ గ్రామాన వేడుకలను నిర్వహించాలని సూచించారు. రైతు దినోత్సవం రోజు వేడుకలు రైతు వేదికల్లో జరగాలని, రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, ప్రస్తుతం సాధించిన ప్రగతిని తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలన్నారు. పరిపాలనా సౌలభ్యం నిమిత్తం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవం రోజు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ, పల్లె, పట్టణ ప్రగతి తదితర కార్యక్రమాల్లో సాధించిన ప్రగతిని తెలియజేయాలన్నారు. జిల్లా స్థాయిలో శాఖల వారీగా సాధించిన ప్రగతి వివరించాలన్నారు. ఏ రోజు ఏ ఏ కార్యక్రమాలు నిర్వహించాలో వివరించారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకుని విజయవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో వైభవోపేతంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గాలలో జరిగే కార్యక్రమాలకు డిఎస్పీలను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డీఈవో అశోక్, డిఆర్‌డిఓ కిరణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైద్య సేవలు విస్తరించాలి: మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త – సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన తరువాత వైద్య సేవలు విస్తరించాయని జిల్లా మెడికల్ హబ్‌గా మారిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్‌విఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్యాత్ ల్యాబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాలకు చెందిన వైద్యులు సూర్యాపేటకు వచ్చి ఆసుపత్రుల్లో పనిచేస్తున్నార న్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే ఆసుపత్రులకు ప్రజాధరణ ఉంటుందన్నారు. కిడ్నీ సెంటర్‌లో ఆధునిక వసతులతో కూడిన క్యాత్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభించడంతో రోగులకు సౌకర్యంగా ఉంటుంది. గ్రామాలకు సైతం వైద్య సేవలు విస్తరించాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పుట్ట కిషోర్, కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, డాక్టర్లు మదన్‌కుమార్, దుర్గాభాయి, సుబ్రహ్మణ్యం, దీపక్‌కుమార్, అనిల్‌కుమార్, మురళీధర్‌రెడ్డి, హర్షవర్ధన్, రామ్మూర్తి యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీరామ్‌కుమార్, అడ్వకేట్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# శీతల పరమేశ్వరి పునఃప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం



**వలిగొండ, ప్రభాతవార్త :** వలిగొండ పట్టణంలో శ్రీశీతల పరమేశ్వరి (బొడ్రాయి) పునఃప్రతిష్ట కార్యక్రమం సోమవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు మంగళతోరణాలతో ప్రారంభించి గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ పంచగవ్యప్రాసన, అఖండ స్థాపన, అగ్గిప్రతిష్ట, అమ్మవారి (బొడ్రాయి) ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా గ్రామపెద్దల, ప్రజలు, బంధు మిత్రుల సమక్షంలో పురోహితులు నంది బట్ల లక్ష్మీనారాయణశాస్త్రి ఆచార్య బ్రహ్మత్వంలో, ఖమ్మం జిల్లా వైరా పట్టణ వాస్తవ్యులు శ్రీవిద్యోపాసకులు కేతముక్క సురేష్‌శర్మ మంత్రోత్సవాలతో నిర్వహించారు. అనంతరం కోటమైసమ్మ అమ్మవారికి దున్నపోతుపై బండారు, పూలు చల్లి గ్రామ సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల రాజు, భాగ్యమ్మరాజు, గ్రామపెద్దలు అన్ని కులాల పెద్దలు వదిలి వేయడం జరిగింది. సాయంత్రం మండపారాధనలు, వాస్తు పూజ, వాస్తు హోమం, మూలమంత్ర అనుష్టానములు, ప్రదోశకాల అర్చన నీరాజనం, మంత్ర పుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కుంభం విద్యాసాగర్‌రెడ్డి, గంగదారి రాములు, బత్తిని లింగయ్య, సహదేవ్, సత్యనారాయణ, ఆయిటిపాముల సత్యనారాయణ, ఎమ్మె లింగస్వామి, మల్లేశం, బుంగమట్ల కిష్టయ్య, మారగొని మల్లయ్య, ఎల్లంకి మురళి అయిటిపాముల కుమార్, పొలెపాక నాగేందర్, కొండూరు బాలరాజు, వెంకటేశం, భాస్కర్, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు పల్లె ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త – సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవంపై ఈ నెల 30న మద్యాహ్నాం 3 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని 23 మండలాల్లో వీడియో కాన్ఫరెన్స్ ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. అధికారులతో పాటు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్నారు. ఎంపిపిలు, జడ్పీటీసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కావాలని సదరు ఆదేశాల్లో పేర్కొన్నారు. పల్లె ప్రగతి దినోత్సవ నిర్వహణపై చర్చించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నారు.

# జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి

### పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

### జిల్లా ఎస్పి కె. అపూర్వరావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న ఏడుగురు ఎఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్పిని మర్యాదపూర్వకంగా పూల మొక్కలను అందజేయడం జరిగింది. పదోన్నతి పొందిన ఎస్ఐలకు యస్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పనిచేసి ప్రజల యొక్క మన్ననలు పొందాలని అన్నారు. బాధితుల న్యాయం జరిగే విధంగా పనిచేయాలని అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని అన్నారు. అనంతరం ట్రాఫిక్ విభాగంలో విధులున నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఎండ వేడిమికి తట్టుకునేందుకు (కంటి అద్దాలు) సన్‌గ్లాస్‌లు, కూలింగ్ హెల్మెంట్‌లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ స్పర్జన్ రాజ్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజ్, సెక్రటరీ సోమయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే

### సోమవారం గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె. అపూర్వరావు

### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా చేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం రోజున వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత పిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

